ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Dialy Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

112645

సంపుటి : 12 సంచిక 195 * సికిందరాబాద్ 18—4—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
క్యాబులు 249 సెం.మీ వరకు సెం.మీ 18 4-00
కంట్రాక్టు 250 సెం మీ 12 నెలలకు 8-00
కంపెనీ, బిందరు కోర్టునోటీసులు " 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం మీ రు. 4-00
ప్యానల్స్: క్యాబులు రు 80/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు రు. 25/-
(సర్టిఫికేట్ 10% అదనం)
వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం.ప్ర)

ఆంధ్రభూమి చందా రేట్లు

	నానికి ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	6-00	6-65	6-40
మూడు నెలలకు	14-68	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఉత్తరవియత్నామ్‌పై భారీయెత్తున దాడులవల్ల యుద్ధం విస్తరించే ప్రమాదం

స్వరణ్ సింగ్ హెచ్చరిక: అమెరికా చర్య శోచనీయమని ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (యు ఎన్. ఐ., పి టి ఐ)

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి బలప్రయోగం మార్గాన్ని అనుసరించబోమని ఘనంగా ప్రకటన చేసిన వెంటనే అమెరికా ఉత్తర వియత్నామ్‌పై బాహాటంగా బలప్రయోగానికి పాల్పడినదని నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విచారం ప్రకటించారు.

వివాదాల పరిష్కారానికి బలప్రయోగం మార్గం కారాదని నిక్సన్ బైనా సందర్భన నూ పైలో జారీచేసిన సంయుక్త ప్రకటనలో అమెరికా ఒప్పుకొని ఉన్నదని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా భారీ యెత్తున జరుపుతున్న విమానదాడులవల్ల శాంతి సంభాషణలకు విఘాతం కలగదమే కాక వియత్నామ్ యుద్ధం విస్తరించే ప్రమాదం కలదనికూడా ఆయన చెప్పారు

అనవసరంగా రక్తపాతం, జన నష్టం సంభవించడమేకాక, సైనిక చర్యలవల్ల వియత్నామ్ సమస్య పరిష్కారం కాదని భారతదేశ దృక్పథప్రాయమని చెబుతూ, శాంతియుత పద్ధతులలో రాజకీయ పరిష్కారం మార్గాన్ని అన్వేషించవలసి ఉందని విదేశాంగ మంత్రి తెలిపారు

అమెరికా యిదివరకెన్నడూ లేనంత ఉధృతంగా ముఖ్యంగా పట్టణాలు, గ్రామాలపై భారీ యెత్తున బాంబు దాడులు జరుపుతున్నందుకు ప్రభుత్వం విచారిస్తున్నదనీ, ప్రజలను బాధలకు గురి చేస్తున్న అమెరికా నిగ్రహ్య వైఖరిని భారత ప్రభుత్వం విరసిస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు

వియత్నామ్ పోరాటంలో తాజా పరిణామాలపై లోక్‌సభలో చర్చ సాగినపుడు అమెరికా విమానదాడులను అరంతిగ్గంగా ఖండించాలని అన్ని వర్గాల సభ్యులు ముక్తకంఠంతో కోరారు.

దక్షిణ వియత్నామ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారత దేశం గురించాలనీ, చర్చలదశలలో వియత్నామ్ సమస్యను చర్చకు కొనిరావడానికి భారతదేశం చొరవ తీసుకోవాలని సభ్యులు వాదించారు

వియత్నామ్ యుద్ధంలో తాజాపరిణామాలపై చర్చజరుపడానికి ఆసియారాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న శ్రీఎస్ ఎస్ మిశ్రా (ప్రతిపక్షకాంగ్రెస్) సూచనను విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే పలువురు సభ్యులు అమెరికావిమాన దాడుల దృష్ట్యా వియత్నామ్ సమస్య తీవ్రరూపం దాల్చినదనీ, సభలో చర్చకు అనుమతించాలని కోరగా స్వల్పకాలిక చర్చకు స్పీకర్ శ్రీ జి. ఎస్ ధిలాన్ అనుమతించారు:

ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభిస్తూ మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ హెచ్ ఎన్. ముఖర్జీ వియత్నామ్‌లో అమెరికా రాక్షస కృత్యాలు ప్రపంచాన్ని ఆగ్రహపరిచాయని చెప్పారు. అమానుషమైన పద్ధతిలో బాంబుదాడులకు ఉత్తేజ్య చేసిన ప్రెసిడెంట్ నిక్సన్ వచ్చి కిరాతకుడుగా, నేరస్థుడుగా చరిత్రలోనిలిచిపోతాడని శ్రీ ముఖర్జీ అన్నారు.

అమెరికా చర్యను భారతదేశం నిర్ద్వంద్వంగా గర్హించాలనీ, ఢిల్లీలోని అమెరికా రాయబారికి నిరసనత్వం తెలిపించి, ఆక్షేపణ పత్రం అందచేయాలని సభ్యుడు వాదించారు

వీరోచితంగా పోరాడుతున్న వియత్నామ్ ప్రజలకు శ్రీ ముఖర్జీ జోహార్లు అర్పిస్తూ, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించి, దౌత్యసంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఎస్ డి. శర్మ (కాం) ప్రసంగిస్తూ, వియత్నామ్ ప్రజలకు ప్రపంచ ప్రజల సానుభూతికలదని అన్నారు తన ఒత్తిడి విధానాలకు వియత్నామ్ ప్రజలు లొంగిపోగలరని ప్రెసిడెంట్ నిక్సన్ భావిస్తే అంతకన్న పెద్ద పొరపాటు ఉండబోదనీ వియత్నామ్‌నుండి అమెరికా తన సైన్యాలను నిశ్శేషంగా ఉపసంహరించుకోవాలని శ్రీ శర్మ కోరారు

అమెరికా చర్యను ప్రెస్సా అసంతృప్తిగా విమర్శించడంలేదని స్పష్టపరుస్తున్నదని కూడా శ్రీ శర్మ పేర్కొన్నారు.

మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబాసు ప్రసంగిస్తూ, స్వల్పకాలిక చర్చ జరపడంకన్న, అమెరికా చర్యను ఖండించాలనే ఒకతీర్మానం ఆమోదించాలని అన్నారు అట్టి తీర్మానం ఆమోదించడానికి ప్రభుత్వం సుముఖంగా లేనట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు. దక్షిణ వియత్నామ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వం గుర్తింపునకు కాలయాపన చేయడంలో ప్రభుత్వం మొండి వైఖరికి కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

అమెరికా తయారు చేసుకుంటున్న ఆధునిక ఆయుధాలకు వియత్నామ్‌ను ప్రయోగశాలగా ఉపయోగించుకుంటున్నదని శ్రీ దినేశ్ సింగ్ విమర్శించారు ఆసియా గడ్డపై యిట ప్రయోగాలకు అమెరికా యత్నించడాన్ని భారతదేశం అలక్ష్యం చేయలేదని ఆయన చెప్పారు. అమెరికా బాంబుదాడులను తక్షణం విరమించని పక్షంలో, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారతదేశం గుర్తించాలని శ్రీ దినేశ్ సింగ్ వాదించారు

శ్రీయుతులు ఎస్. ఎన్ మిశ్రా (ప్రతిపక్ష కాంగ్రెస్). కె పి. ఉన్నికృష్ణన్ (కాం) రాజాబహదూర్ సింగ్ (ఇం), టి ఆర్. భగత్ (కాం), నమర్‌గుహ (సోష) శశిభూషణ్ (కాం), శ్రీమతి గాడ్‌ఫే (ఇం). శ్రీమతి షీలాకౌల్ (కాం) ప్రభృతులు తమ ప్రసంగంలో అమెరికా దాడులనువ్యతిరేకించారు.

జార్జిరెడ్డి హత్యకేసులో మరోముగ్గురు విద్యార్థి నాయకుల అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 17

మరో ముగురు విద్యార్థి నాయకులను నేడు అరెస్టు చేయడంతో జార్జిరెడ్డి హత్య కేసులోని ప్రధాన నిందితులను అందరిని పోలీసులు నిర్బంధించినటనది

పోలీసులు ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురిని అడిషియల్ కస్టడీలో ఉంచారు నేడు పోలీసులు అరెస్టు చేసిన వారు నూర్‌దాస్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, జై ప్రకాశ్, ఇంతకుముందే పోలీసులు నరసింహారెడ్డి, పట్టుపహల్వాన్ లఖన్‌సింగ్ సత్యనారాయణను అరెస్టు చేశారు

మరి కొందరిని అరెస్టుచేయడంతో కేసు దర్యాప్తు పూర్తి అవుతుందని కొద్ది రోజులలో చార్జిషీటును దాఖలు చేస్తారని పోలీస్ డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీనివాసన్ తెలిపారు

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో 144 సెక్షన్‌ను ప్రవేశ పెట్టారు కర్ఫ్యూలను కట్టుదిట్టం చేశారు అన్ని హాస్టల్స్ యూనివర్సిటీ కళాశాలల చుట్టూ పోలీస్ బందోబస్తు పెంచారు

జార్జిరెడ్డి మరి కొందరిలో కలసి గత శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్‌కు యువజనకాంగ్రెస్ వదాన వదారం చేయడానికి వెళ్లగా భారతీయ విద్యార్థి పరిషత్తు గ్రూపు నూర్‌దాస్‌రెడ్డి లఖన్‌సింగ్ మరికొందరు వారిని వ్యవహారం చేయవద్దని నిలదీశారని జార్జిరెడ్డి వెళ్ళిపోతుండగా ఆయనపై నూర్‌దాస్‌రెడ్డి లఖన్ సింగ్, రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి పట్టు, జై ప్రకాశ్, సత్యనారాయణతోసహా పది పన్నెండు మంది చుట్టు ముట్టారని నూర్‌దాస్‌రెడ్డి లఖన్‌సింగ్ అయినను కత్తితో పొడిచారని శ్రీనివాసన్ తెలిపారు

జార్జిరెడ్డిని హత్యచేయడానికి ఉపయోగించిన కత్తిపోలీసులకు దొరికినదని జార్జ్ రెడ్డిపద్ద కూడా ఒకకత్తి ఒక చేతిపొడుగు దొరికినదని డి ఐ జి తెలిపారు

కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ రాజ్ బహదూర్‌గౌడ్, జారిరెడి హత్యాసంఘటన విశ్వవిద్యాలయ విద్యార్థులలో ఆర్ ఎస్ ఎస్ జనసంఘం వర్గాల పాలబ్యానికి మతోన్మాద దౌర్జన్యశక్తులు చెరిగడానికి నిదర్శనంగా వర్ణించారు విశ్వవిద్యాలయ ఆవరణలో ఆర్. ఎస్. ఎస్ పరేడీలను నిషేధించాలని వేరసులను కరినంగా శిక్షించాలని ఆయన కోరారు

నిక్సన్ ప్రభుత్వ విధానంపై లోక్‌సభలో పలువురు సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (యు ఎన్. ఐ., పి టి ఐ)

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి బలప్రయోగం మార్గాన్ని అనుసరించబోమని ఘనంగా ప్రకటన చేసిన వెంటనే అమెరికా ఉత్తర వియత్నామ్‌పై బాహాటంగా బలప్రయోగానికి పాల్పడినదని నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విచారం ప్రకటించారు.

వివాదాల పరిష్కారానికి బలప్రయోగం మార్గం కారాదని నిక్సన్ బైనా సందర్భన నూ పైలో జారీచేసిన సంయుక్త ప్రకటనలో అమెరికా ఒప్పుకొని ఉన్నదని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు

ఉత్తర వియత్నామ్‌పై అమెరికా భారీ యెత్తున జరుపుతున్న విమానదాడులవల్ల శాంతి సంభాషణలకు విఘాతం కలగదమే కాక వియత్నామ్ యుద్ధం విస్తరించే ప్రమాదం కలదనికూడా ఆయన చెప్పారు

అనవసరంగా రక్తపాతం, జన నష్టం సంభవించడమేకాక, సైనిక చర్యలవల్ల వియత్నామ్ సమస్య పరిష్కారం కాదని భారతదేశ దృక్పథప్రాయమని చెబుతూ, శాంతియుత పద్ధతులలో రాజకీయ పరిష్కారం మార్గాన్ని అన్వేషించవలసి ఉందని విదేశాంగ మంత్రి తెలిపారు

అమెరికా యిదివరకెన్నడూ లేనంత ఉధృతంగా ముఖ్యంగా పట్టణాలు, గ్రామాలపై భారీ యెత్తున బాంబు దాడులు జరుపుతున్నందుకు ప్రభుత్వం విచారిస్తున్నదనీ, ప్రజలను బాధలకు గురి చేస్తున్న అమెరికా నిగ్రహ్య వైఖరిని భారత ప్రభుత్వం విరసిస్తున్నదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు

వియత్నామ్ పోరాటంలో తాజా పరిణామాలపై లోక్‌సభలో చర్చ సాగినపుడు అమెరికా విమానదాడులను అరంతిగ్గంగా ఖండించాలని అన్ని వర్గాల సభ్యులు ముక్తకంఠంతో కోరారు.

దక్షిణ వియత్నామ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారత దేశం గురించాలనీ, చర్చలదశలలో వియత్నామ్ సమస్యను చర్చకు కొనిరావడానికి భారతదేశం చొరవ తీసుకోవాలని సభ్యులు వాదించారు

వియత్నామ్ యుద్ధంలో తాజాపరిణామాలపై చర్చజరుపడానికి ఆసియారాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న శ్రీఎస్ ఎస్ మిశ్రా (ప్రతిపక్షకాంగ్రెస్) సూచనను విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే పలువురు సభ్యులు అమెరికావిమాన దాడుల దృష్ట్యా వియత్నామ్ సమస్య తీవ్రరూపం దాల్చినదనీ, సభలో చర్చకు అనుమతించాలని కోరగా స్వల్పకాలిక చర్చకు స్పీకర్ శ్రీ జి. ఎస్ ధిలాన్ అనుమతించారు:

ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభిస్తూ మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ హెచ్ ఎన్. ముఖర్జీ వియత్నామ్‌లో అమెరికా రాక్షస కృత్యాలు ప్రపంచాన్ని ఆగ్రహపరిచాయని చెప్పారు. అమానుషమైన పద్ధతిలో బాంబుదాడులకు ఉత్తేజ్య చేసిన ప్రెసిడెంట్ నిక్సన్ వచ్చి కిరాతకుడుగా, నేరస్థుడుగా చరిత్రలోనిలిచిపోతాడని శ్రీ ముఖర్జీ అన్నారు.

అమెరికా చర్యను భారతదేశం నిర్ద్వంద్వంగా గర్హించాలనీ, ఢిల్లీలోని అమెరికా రాయబారికి నిరసనత్వం తెలిపించి, ఆక్షేపణ పత్రం అందచేయాలని సభ్యుడు వాదించారు

వీరోచితంగా పోరాడుతున్న వియత్నామ్ ప్రజలకు శ్రీ ముఖర్జీ జోహార్లు అర్పిస్తూ, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించి, దౌత్యసంబంధాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఎస్ డి. శర్మ (కాం) ప్రసంగిస్తూ, వియత్నామ్ ప్రజలకు ప్రపంచ ప్రజల సానుభూతికలదని అన్నారు తన ఒత్తిడి విధానాలకు వియత్నామ్ ప్రజలు లొంగిపోగలరని ప్రెసిడెంట్ నిక్సన్ భావిస్తే అంతకన్న పెద్ద పొరపాటు ఉండబోదనీ వియత్నామ్‌నుండి అమెరికా తన సైన్యాలను నిశ్శేషంగా ఉపసంహరించుకోవాలని శ్రీ శర్మ కోరారు

అమెరికా చర్యను ప్రెస్సా అసంతృప్తిగా విమర్శించడంలేదని స్పష్టపరుస్తున్నదని కూడా శ్రీ శర్మ పేర్కొన్నారు.

మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబాసు ప్రసంగిస్తూ, స్వల్పకాలిక చర్చ జరపడంకన్న, అమెరికా చర్యను ఖండించాలనే ఒకతీర్మానం ఆమోదించడానికి ప్రభుత్వం సుముఖంగా లేనట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు. దక్షిణ వియత్నామ్ తాత్కాలిక విప్లవ ప్రభుత్వం గుర్తింపునకు కాలయాపన చేయడంలో ప్రభుత్వం మొండి వైఖరికి కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

అమెరికా తయారు చేసుకుంటున్న ఆధునిక ఆయుధాలకు వియత్నామ్‌ను ప్రయోగశాలగా ఉపయోగించుకుంటున్నదని శ్రీ దినేశ్ సింగ్ విమర్శించారు ఆసియా గడ్డపై యిట ప్రయోగాలకు అమెరికా యత్నించడాన్ని భారతదేశం అలక్ష్యం చేయలేదని ఆయన చెప్పారు. అమెరికా బాంబుదాడులను తక్షణం విరమించని పక్షంలో, తాత్కాలిక విప్లవ ప్రభుత్వాన్ని భారతదేశం గుర్తించాలని శ్రీ దినేశ్ సింగ్ వాదించారు

శ్రీయుతులు ఎస్. ఎన్ మిశ్రా (ప్రతిపక్ష కాంగ్రెస్). కె పి. ఉన్నికృష్ణన్ (కాం) రాజాబహదూర్ సింగ్ (ఇం), టి ఆర్. భగత్ (కాం), నమర్‌గుహ (సోష) శశిభూషణ్ కాం., శ్రీమతి గాడ్‌ఫే (ఇం). శ్రీమతి షీలాకౌల్ కాం) ప్రభృతులు తమ ప్రసంగంలో అమెరికా దాడులనువ్యతిరేకించారు.

కృష్ణగఢ్‌లో కర్ఫ్యూ విధింపు: ఇద్దరిమృతి, ఆరుగురికి గాయాలు

కృష్ణగఢ్, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

కాల్పులు కత్తిపోట్ల సంఘటనలో ఇద్దరు చనిపోవడం ఆరుగురు గాయపడటంతో నేటి ఉదయం పదకొండు గంటల సుండి కృష్ణగఢ్‌లో తొమ్మిది గంటల కర్ఫ్యూ విధించారు

కొత్తగా ఏర్పరచిన అడ్‌హాక్ జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ ఒక వర్గంవారు కృతం నెల రద్దు అయిన కమిటిని పరోక్ష పరంవారు ఒంపరుచేయ ఘర్షణకు దిగారని తెలుస్తున్నది

రద్దు అయిన కమిటిని బలపరచేవర్గం ఒకటి నిన్న రాత్రి స్టెన్‌గన్‌లు, రివాల్వర్లు, దేశీబాంబులతో పట్టణంలోని ఒక బస్తీపై దాడిజరిపి అడ్‌హకమిటిని బలపరచేవారిని వారి ఇళ్ళ నుండి బయటికిలాగి ఒకరిని కాల్చిచంపారు ఆరుగురిని గాయపరచారు. గాయపడినవారి సందరిని ఆస్పత్రిలో చేర్చారు. నలుగురివిషమస్థితి క్లిష్టంగా ఉన్నది. ఈ సంఘటన సందర్భంగా ఇంతవరకు 12 మందిని అరెస్టు చేశారు

అడ్‌హాక్ కమిటిని బలపరచే ఒక వ్యక్తిని నేటి ఉదయం కాంగ్రెస్ కార్యాలయం ముందు కత్తితోపొడిచి చంపారు.

జిల్లామెజిస్ట్రేట్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలను విధించారు. శాంతిభద్రతల పరిపోషణకై కలకత్తానుండి అదనపు పోలీస్ సిబ్బంది. సరిహద్దురక్షణదళం వచ్చాలాన్ని పిలిపిస్తున్నారు.

నేపాల్ ప్రధాని బిస్తా ఢిల్లీ రాక

ఇందిరాగాంధీ ప్రభృతుల ఘనస్వాగతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (యు.ఎన్ ఐ పి టి ఐ)

భారత దేశంలో 16 రోజుల పర్యటన కార్యక్రమంపై నేపాల్ ప్రధాని శ్రీ కిరినిధి బిస్తా నేడిక్కడకు వచ్చారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీనురేంద్ర పాల్‌సింగ్, ఢిల్లీ మేయర్ శ్రీ కేదారనాథ్ సహాని, విదేశాంగశాఖ ఉన్నతాధికారులు విమానాశ్రయంలో శ్రీ బిస్తాకు స్వాగతం చెప్పారు

నేపాల్ ప్రధానికి స్వాగతంచెప్పడానికై విమానాశ్రయానికి వచ్చిన విదేశ దౌత్య ప్రతినిధులలో సోవియట్ చైనా దౌత్య ప్రతినిధులు కూడా ఉన్నారు

నేపాల్‌లో భారత మాజీ రాయబారి, ప్రస్తుతం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ నేపాల్‌లో భారత రాయబారి శ్రీ ఎల్. పి సింగ్ కూడా విమానాశ్రయానికి హాజరైనారు.

శ్రీ బిస్తా సైనిక వందనం స్వీకరించిన అనంతరం. విమానాశ్రయంనుండి కారులో రాష్ట్రపతి భవన్‌కువెళ్ళారు. దారిపొడవునా భారత, నేపాలీ పతాకాలతో తోరణాలు. స్వాగత నినాదాలతో జేజేలు కట్టారు

క్రమశిక్షణా ఉల్లంఘన దర్యాప్తునకు కేంద్ర పరిశీలకులు

ఉపసంఘంలో చర్చ అనంతరం నియామకం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లి, ఏప్రిల్, 17

ఆంధ్ర పదేశ్, మైసూర్, బిహార్, ఇంకా ఇతర రాష్ట్రాలలో ఇటివలి రాజ్యసభ ఎన్నికల సందర్భంలో జరిగిన కమ శిక్షణ ఉల్లంఘనలపట కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానవర్గం ఆందోళన వ్యక్తపరచినది.

శ్రీయుతులు వకుద్దిన్ అలీ అహమద్, ఉమాశంకర్ దీక్షిత్, సిద్ధార్థశంకర్‌రాయ్, మలప్ప కొల్లూర్‌లతో కూడిన కమశిక్షణ సంఘం సభ్యులు పార్టీ వ్యతిరేక వోటింగు గురించి చర్చించినది

పార్టీలో తలెత్తిన లోపాలను పరిశీలించడానికి ఆయా రాష్ట్రాలకు పరిశీలకులను పంపుతున్నారు.

పద్నాలుగుమందిని పార్టీ వ్యతిరేక చర్యల కారణంగా సస్పెండ్‌చేస్తూ ఎ పి సి సి అధ్యక్షుడు శ్రీమొహమ్మద్ ఇస్మాయిల్ తీసుకొన్నచర్య పరిశీలిస్తే తీవ్రతరమైనదనని అధిష్ఠాన వర్గంవారు అభిప్రాయపడుతున్నట్లు చెపుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు అధ్యక్షుల ఎంపికలో శ్రీ కె బ్రహ్మానందరెడి సహకారం పొందలేకపోయారని అధిష్ఠానవర్గంవారు గమనించారు

రాజ్యసభకు ఒక్క శ్రీ కె పున్నయ్య అభ్యర్థిత్వానికితప్పక్కిన ఏభ్యర్థిత్వానికి కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్య ఆమోదంలేనట్లుకూడా తెలుస్తున్నది

జూన్‌లో జరుగనున్న కౌన్సిల్ ఎన్నికల విషయంలో అధిష్ఠానవర్గం ఆందోళన వ్యక్తపరచినది

కాంగ్రెస్ పార్లమెంటరీలోర్డు గుంటూరు జిలాకుచెందిన ఇద్దరు హరిజన నాయకులు శ్రీయుతులు మాదాసు నాగయ్య జియ్యర్ దాసు తెలంగాణానుండి డాక్టర్ నాగన్న, లక్ష్మణ్, విజయవాడనుండి చిటమరపల్లి అభ్యర్థిత్వాలను ఆమోదించినట్లు తెలుస్తున్నది అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా వోటింగ్ జరుగకుండా చూడడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి

"అపోలో 16" చంద్ర మండల యాత్ర కొనసాగింపు

హూస్టన్, ఏప్రిల్ 17 (రాయిటర్)

"అపోలో-16" వ్యోమనౌక చంద్రమండల దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నది

అపోలో నౌకలోని ముగ్గురు వ్యోమయాత్రికులు నిద్రిస్తున్నారు.

చంద్రమండలంపై దిగే "ఓరియన్"పై ఒక చోట రంగు పొరలేచినట్లు ఉండటం శాస్త్రజ్ఞులను ఆశ్చర్యం కలిగించింది ఐతే వ్యోమనౌక చంద్రమండలంపై దిగడానికి ఇది అంతరాయం కాబోదని శాస్త్రజ్ఞులు భావించారు

కేరళ బోటుప్రమాదంలో 28 మంది గల్లంతు

త్రివేంద్రం, ఏప్రిల్ 17 (పి టి ఐ)

ఇక్కడికి ఆరు కిలోమీటర్ దూరంలో చెరియముట్టం తరువంచి మధ్య కలిపుస నదిలో ఒక బోటు మునిగి 28మంది చనిపోయారని తెలుస్తున్నది ఈ ప్రమాదం నేటి ఉదయం జరిగినది

ప్రమాదానికి గురైన ఈ బోటులో మొత్తం 40మంది వచ్చారు. వారిలో 17 మందిని జాలరులు గట్టుకు చేర్చారు.

ప్రమాదానికి సంబంధించిన మిగతా వివరాలు ఇంకా అందలేదు

ఈ బోటు నదిలోకి పోకుండా పోయినపని రెండు మంది సంతతి నుండి 17 మంది జాలరులు రక్షించారని తెలుస్తున్నది పోలీసులని చిక్కిన నిమిత్తం హాస్పిటల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. వారికి ఎటువంటి ప్రమాదం లేదని డాక్టరు తెలిపారు.

నగరంలో ఉష్ణోగ్రత

హైదరాబాద్, ఏప్రిల్ 17
గరిష్ఠ ఉష్ణోగ్రత: 37 సెం. డి
కనిష్ఠ ఉష్ణోగ్రత: 23 సెం. డి.

పచ్చీస్ ఆరుమాసాలలో భూసంస్కరణలు పథకాలు

గ్రామీణ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ముఖ్యమంత్రులకు ప్రధాని తాకీదు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లి, ఏప్రిల్ 17

కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల సదస్సులో పరిమితిపెట్టే అరుమాసాలలో భూసంస్కరణలను అమలు పరచడం మీద ఆధారపడి ఉంటుంది.

భూకమతాల గరిష్ఠపరిమితి 30స్థానాదర్శ యకరాలకు హెచ్చించడం కేంద్ర భూసంస్కరణల సంఘం సిఫార్సులను సవరించాలని కోరుతూ చాలా మంది ముఖ్యమంత్రులు వధానికి వ్రాసిన కారణంగా భూసంస్కరణల అమలుకు అధిక పాధాన్యమిస్తున్నారు

పంజాబ్ విధానసభ కాంగ్రెస్ పార్టీ మరో అడుగుముందుకువేసి ఈవిషయంపై ఒక తీర్మానమే ఆమోదించింది. అది శ్రీ కృష్ణకాంత్ వంటి "యంగ్ టర్క్" నాయకులకు కోపకారణమైనది

తిరిగి రాజ్యసభకు ఎన్నికై కాంగ్రెస్ పార్టీకి ప్రధాన కార్యదర్శి అయిన శ్రీకృష్ణకాంత్ తిరోగామిచర్యకు బాధ్యుడై నందుకు పంజాబ్‌ముఖ్యమంత్రి జ్ఞానీజైల్‌సింగ్‌ను దుయ్యబట్టారు.

పంజాబ్ కాంగ్రెస్‌పార్టీ తమ నిర్ణయాన్ని మార్చుకొంటున్నట్టు తెలియవచ్చినది బహుశా జ్ఞానీజైల్‌సింగ్ ఇటీవల ప్రధానిని కలసుకున్నప్పుడు ఆయన కిమాట స్పరించవలసి ఉంటారు.

కేంద్ర కాంగ్రెస్‌పార్టీ ఆంధ్ర పదేశ్ మధ్యపదేశ్, బీహార్‌రాష్ట్రాల వైఖరిని కూడా విమర్శించింది.

ఆంధ్రపదేశ్‌కు సంబంధించినంత మట్టుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె సూర్యనారాయణ భూసంస్కరణల గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావుకు ఒక లేఖ వ్రాసారు

కాంగ్రెసిపారీ కార్యవర్గంలో శ్రీ సూర్యనారాయణ భూసంస్కరణల సమస్యపై చర్చను పారంభించారు.

శ్రీ బహ్మానందరెడ్డి నాయకత్వంలో పూర్వ శాసనసభలు ఒక బిల్లును ఆమోదించినది కానీకేంద్ర వ్యవసాయమంత్రిత్వశాఖ, హోమింగ్ కమిషన్, రాష్ట్రపతి శ్రీ వి వి. గిరి ఆమోదించని కారణంగాబిల్లును శాసనసభల పునఃపరిశీలనకై తిప్పి పంపించారు.

కేంద్ర భూ సంస్కరణల సంఘం దిగువ సిఫార్సులు చేసింది

1. గరిష్ఠపరిమితి భార్యాభర్తలు మైనర్ పిల్లలు సభ్యులుగా ఉండే మొత్తం కుటుంబానికి వర్తించాలి

2. కుటుంబ సభ్యులు అయిదుగురికి మించినట్లయితే కుటుంబ గరిష్ఠ పరిమితికి రెండింతలకు మించకుండా అదనపు భూమి ప్రతి కుటుంబ సభ్యుని పేర అనుమతించవచ్చు

3. అయిదుగురు సభ్యులున్న కుటుంబానికి గరిష్ఠ పరిమితి ప్రభుత్వ జలాధారం లేక ఏటా రెండు పంటలకు పారుదల సౌకర్యం ఉండే నీటి వనరుల కింద ఉండే భూమిని పాలిపడికగా తీసుకొంటే 10

(మిగతా 2వ పేజీలో)

బస్సుడికొనిమూడురిక్షాలు దెబ్బతిన్న సంఘటన

హైదరాబాద్ ఏప్రిల్ 17

సికిందరాబాద్‌లోని కామత్‌హోటల్ సమీపంలో రోడ్డు ప్రక్కన నిలబెట్టిఉన్న ఆర్ టి సి. బస్సు ఆకస్మాత్తుగా స్టార్టు అయి ముందుకు రావడంతో దాన్లో పడుకొని కునుకు తీస్తున్న ఒకరిక్షావాలాకు కొద్దిలో ప్రమాదం తప్పినది ఈ బస్సు గుర్తుకొవడంతో మూడు రిక్షాలు దెబ్బతిని చెడిపోయాయి

ఈ ప్రమాదం నేటి మధ్యాహ్నం మూడు గంటలకు జరిగినది. ఆర్ టి సి బస్సులో డ్రైవరు కాని మరొకరు కాని ఈ సంఘటన జరిగినప్పుడు లేరు. ఆ బస్సు కొన్ని గజాలు ముందుకు వెళ్ళి తెలిగాచే స్థంభానికి గుర్తిడుకొని ఆగిపోయింది.

నార్కెట్‌పల్లి నుండి వస్తున్న ఈ ఆర్. టి. సి బస్సు పైయిలకాగా కామత్ హోటల్ సమీపంలో దానిని ఆపివేసి బస్సులోని ప్రయాణికులందరిని మరో బస్సులో పంపించివేసిన తర్వాత డ్రైవరు కండక్టరు బస్సును అక్కడఉంచి ఈ సమాచారాన్ని ఖనిదిపోకు తెలియచేయడానికి వెళ్ళారని తెలుస్తున్నది. ఆ బస్సు సెల్ఫ్‌స్టార్టరుకు ఎవరో లాగి ఉన్నందున అది ముందుకు కదలినది

గుజరాత్ ముఖ్యమంత్రి శాసనసభకు ఎన్నిక

అహ్మదాబాద్ ఏప్రిల్ 17

గుజరాత్‌లోని జామ్‌నగర్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడుగా గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మనుభాయ్ పటేల్ ఎన్నికైనారు.

ప్రధానమంత్రి జ క్యానికై వి

పంచాంగం

మంగళవారం, ఏప్రిల్ 18

స్వస్తి శ్రీ శాంధమాన పరిధావి నామ సంవత్సర అధిక వైశాఖ శుక్ల పంచమి ఉదయం గం 9-14 నిం॥ల వరకు తదుపరి షష్ఠి మృగశిర మధ్యాహ్నం గం 12-30 నిం॥ల వరకు తర్వాత ఆర్ద్రా నక్షత్రం శాంతి గం 8-35 నిం॥ల నుండి గం 10-01 నిం॥ల వరకు

ఉదయము ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్వీకృతులకు శుభం శుభకరం సంబంధ విషయములకు, గృహనిర్మాణములు మార్పులకు, ఇందుమతుల కుండి సహాయపేక్షకు శుభము

మధ్యాహ్న సాయంసమయములు ఏ కొత్త ప్రయత్నములకు శుభముకాదు వ్యాపారపు ఒప్పందములు, గృహములు భూములు కొనుగోలు చేయుట, ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములకు. స్వీకృతులకు విహారంగ సభలకు శుభ పతితముల నీయరాదు

వ్యాపారరంగం:- నిండి బంగారములు, పాకులు, షేరు యధాతథముగా నుండును నూనెలు, నూనెగింజలు ధర హెచ్చును. ప్రతి జనవారం ధర తగ్గును

ఆంధ్రభూమి

మంగళవారం, 18 ఏప్రిల్ 1972

జాతీయసంపద: పనికిరాని సూత్రాలు (4)

సిరినంపదలను నిరంతరం ఇతోధికంగా సృష్టించి, అన్ని రంగాలలోనూ ఉత్పత్తి పెంచితేగాని పంపకానికి. సామాన్యుల సమున్నతికి అవకాశం లేదనే నినాదం కొత్తదీ కాదు, గొప్ప పరిశోధనచేసి ఇవతలకు లాగిన అత్యద్భుత. వినూత్న, ఆర్థిక సూత్రమూకాదు:- నిర్విరామకృషీ అధికోత్పత్తీ, అన్ని వేళలలోనూ. అన్ని పరిస్థితులలోనూ జరుగుతూనే ఉంటుంది:- కరువు కాటకాలు. యుద్ధాలు, రాజకీయ సంక్షోభాలు, అరాచకం- మొదలైన యీతిబాధలు తరుచుగా వస్తూంటాయి:- ఏ దేశానికైనా ప్రకృతి వైపరీత్యాలు అప్పుడప్పుడు తప్పవు:- యీతిబాధల పీడ మన దేశంలో చాల ఎక్కువ:- మానవ కల్పిత దురాగతాలు అంతకంటె ఎక్కువ:- నిజమేగాని ఇన్నింటి మధ్యా కాలగమనంలో దేశసౌభాగ్యం అంతో యింతో యినుమడిస్తూనే ఉంటుంది:- మానవతావాదాన్ని బలవంతులూ, పెత్తందార్లూ, ప్రతిఘట్టంలోనూ ప్రతిఘటిస్తూనే వస్తున్నారు.

అధికోత్పత్తి:- పంపకం, రెండు ప్రధాన సమస్యలున్నాయి:- విప్లవాత్మక సంస్కరణలకు యిది తరుణం కాదంటున్నారు ధనిక స్వాములు:- మంచిది:- వాళ్ళ వాదన అంగీకరించుదాము:- ఉత్పత్తి ఎంత వరకూ పెరగాలి:- అధమపక్ష సాంఘిక న్యాయంకోసం దుర్బల వర్గాలు ఎంతకాలం నిరీక్షించాలి:- తీవ్ర సంస్కరణలకు "అనుమతి" ఎప్పుడిస్తారు ధనిక వర్గాలవారు:- స్పష్టంగా చెప్పి, ధ్యేయాలు వివరించాలికదా:

మన దేశంలో ఎటు చూసినా పేదరికం తాండవిస్తున్నది నిజమే:- వర్తమాన దేశాల తప్పనిసరి అవలక్షణాలన్నీ మనల్ని పీడిస్తున్నాయి:- అధికోత్పత్తి అవశ్యం కావాలి:- [illegible] ప్రాథమిక జాతీయావసరాన్ని సాకుగా తీసుకున్నదాని కారణంగా విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలను వాయిదా వెయ్యాలనే ఉద్యమాన్ని ప్రారంభించడం సంఘ వ్యతిరేక చర్య-

అధికోత్పత్తి—పంపకం మాయావాదంలోని అంతర్యాన్ని గ్రహించాలంటే ఎంతో శ్రమవడనక్కరలేదు:- అమెరికా పరిస్థితులను ఒక్కసారి తలకిస్తే చాలును:- ప్రపంచదేశాలన్నింటిలోనూ మహాసంపన్న దేశం అమెరికా:- సమస్త రంగాలలోనూ అక్కడ జరుగుతున్న పరమోత్పత్తి నిజంగా ఊహాతీతస్థాయి చేరుకుంది:- పేదరికాన్ని బహిష్కరించిన కుబేర రాజ్యమది:- జననాభ్య తక్కువ:- "శ్రీలు పొంగే జీవగడ్డ":- ఐనా, అమెరికాలో యివాళ 20 లక్షల మంది నిరుద్యోగులు ఉపాధిలేక అలమటిస్తున్నారు:- దేశాలకు దేశాలనే పోషిస్తున్న అమెరికన్ పాలకులు, తమదేశంలో 20 లక్షల నిరుద్యోగుల్ని ఎలాసృష్టించగలిగారు:- "అధికోత్పత్తి" సూత్రం గాలికెగిరిపోయింది:- పెటుబడిదారీ వ్యవస్థలో సాంఘిక న్యాయానికి తావు లేదు:-

క్యాపిటలిస్టు విధానాలకు సంబంధించినంతవరకూ, అమెరికా చాలా అభ్యుదయ దేశమని అంగీకరించాలి:- సాంఘిక సంక్షేమం రంగరించిన క్యాపిటలిజాన్ని అక్కడి ధనికస్వాములనుసరిస్తున్నారు:- ఔదార్యానికి కరువులేదు:- ఐనప్పటికీ ధనికస్వామ్య కర్కశత్వం తప్పడంలేదు:- వ్యవస్థ అలాంటిది.

మన దేశంలో సంస్కార వంతమైన క్యాపిటలిజమే యింత వరకూ ఏర్పడలేదు:- కేవలం "గలాపెట్టె" మనస్తత్వం ధనిక స్వాములే పారిశ్రామిక, వాణిజ్య, వర్తక, రంగాలను శాసిస్తున్నారు.

1972/73 కేంద్ర బడ్జెటులో సామ్యవాది ధాయలు లేనేలేవు:- శ్రీ చవాన్‌గారు మసిబూసి మారేడుకాయచేసి, పన్నుల జంత్రిని తన్మాత్రం సవరించారంతే:- అంతమాత్రం కూడా యిష్టంలేని క్యాపిటలిస్టు వర్గాల ప్రచారకులు ప్రభుత్వాన్ని భయపెడుతున్నారు:- పన్నుల భారంవల్ల అధికోత్పత్తి దెబ్బతీయబడుతుందంటున్నారు:- మార్కెట్‌లోకి పెట్టుబడి రాదంటున్నారు:- ప్రరిశ్రమలను ప్రోత్సహించి, జాతీయ సంపద హెచ్చించాలంటే, వాటికి ప్రత్యేక సదుపాయాలు కల్పించి, రకరకాల రాయితీలు యివ్వాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నారు:- వారి మొహమాటాలకు పాలకులు లొంగిపోతున్నారు.

రెండు వేల కోట రూపాయిల "చీకటి ధనం" ఆర్థిక వ్యవస్థ రక్తనాళాలలో విషంవలె ప్రవహిస్తున్నంతవరకూ, పన్నులను పెంచినా ఒకటే, దించినా ఒకటే:- "మిశ్రమ ఆర్థిక విధానం"లో అధికోత్పత్తి సత్ఫలితాలను సాంఘిక న్యాయానికి జోడించాలంటే. కఠోరమైన శాసనాలద్వారా తప్ప సాధ్యం కాదు:- క్యాపిటలిస్టు పద్ధతిలో అధికోత్పత్తి, సామ్యవాద పద్ధతిలో పంపకం. రెండింటి సమన్వయాన్నీ సాధించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు జల్లెడలో నీరు తోడడంవంటివి.

ఓం ప్రథమం అధికోత్పత్తి సాధించి, ఆతరువాత మాటాడాలనేవారు, ఉత్పత్తి పెరుగుదలతోపాటు ఆదాయాల మధ్య దారుణ అఖాతాన్ని తగ్గించడానికీ, సాంఘిక న్యాయాన్ని విస్తరింపచేయడానికీ, నిర్దిష్టమైన పథకాలను సూచించాలికదా:- కేవలం "ఉత్పత్తి" ఏకతారను మాత్రమే మీటుతున్నవారిని సాంఘికన్యాయ వ్యతిరేకులుగా అనుమానించకతప్పదు

ఆర్థిక వ్యవస్థలో నేడు అనుసరిస్తున్న విధానాలు అత్యధిక జనావళి పేదరికాన్ని తాయవరుస్తాయిగాని సహాయం చెయ్యవన్నంత వరకూ యథార్థాన్ని శ్రీమతి గాంధీగారు క్రమంగా పోల్చుకుంటున్నారు:- ప్రత్యామ్నాయ మార్గాలు మాత్రం ఆమెకు తెలియడం లేదు:- నిశితంగా పరిశీలిస్తున్నారు:- ఆమెను పరివేష్టించిన సలహాదారులకు నిర్దిష్టమైన ధ్యేయాలూ, ఆశయాలూ, ఏవీలేవు:- ఆర్థిక శాస్త్ర నిపుణులనబడేవారు విదేశ సిద్ధాంతాలను మితిమీరి ఆరగించి జీర్ణంకాక బాధపడుతున్నారు:- స్థానిక పరిస్థితులను అర్థం చేసుకోరు:- ఢిల్లీ, బొంబాయి. ఆకాశసౌధాలనుండి క్రిందికి దిగరు:- "స్టాక్ మార్కెట్" జూదాన్ని స్వేచ్ఛగా అనుమతిస్తున్న ప్రభుత్వం "గుప వ్యాపార నిరోధక- కమిషన్" నియమించి, పారిశ్రామిక ధనబల కేంద్రీకరణను నివారించడానికి ప్రయత్నించడం హాస్యాస్పదం కాదా? బ్యూరోక్రసీ యంత్రాంగంనిండా అవినీతి పొగమంచు అలముకుంది:- ఎర్రచేపు కిటారణ్యంలో, సామాన్యుడి గోడు వినే నాధుడు లేడు:- దస్తరాలు కదలవు:- రాష్ట్రస్థాయిలో పాలకులకు ముఖ తగాయిదాలతోనే పొద్దుపోతున్నది:- ప్రజాసమస్యలను ఏకాగ్రతతో అధ్యయనం చెయ్యడానికి తీరిక ఎక్కడిది?- అభిరుచి సైతం లేదు:- గడుసు కిబుర్లతో రోజులు దొర్లించేస్తారు:- ఏదైనా ఒక సమస్య అమాంతం ఉగ్రరూపం ధరిస్తే, హడావుడిచేసి, అక్కడక్కడ "మాసికలు" వేసి, గండం గడిచాక, మూల సమస్యను పూర్తిగా విస్మరిస్తారు:- పరిస్థితి మళ్ళీ విషమించేదాకా దాని మొహం చూడరు:- ఇటువంటి కృతక, కృతిమ, వాతావరణంలో జాతీయార్థికవ్యవస్థ ధనిక స్వామ్యానికి ఊడిగం చేస్తూ, ఐదుగు జీవులను పెక్కు భంగుల హింసిస్తున్నది.

భూసంస్కరణలు

(1వ పేజీ తరువాయి)

నుండి 18 ఎకరాల లోపల నిర్ణయించాలి భూమితీరు, ఉత్పత్తి. పంట రాష్ట్రానికి రాష్ట్రానికి: ప్రాంతానికీ ప్రాంతానికీ మధ్య వేర్వేరుగాఉంటాయి కాబట్టి నిర్దిష్టంగా కేవలం ఒక పాతిపదికను సూచించాడు అంతేకాని ఖచ్చితంగా దేశమంతటికీ గరిష్ఠ పరిమితి ఇంతఉండాలని సూచించలేదు

4. ఇతర రకాల భూములకు భూమి ఉత్పాదక విలువనుబట్టి స్థిమ్పుతులు నిర్ణయించవలసి ఉంటుందికాబట్టి అందుకుగాను నీటి అందుబాటు, భూమివర్గీకరణ ప. దేశాలు ఇవన్నీ చూడాలి కు స్కీ భూములకు కుటుంబ గరిష్ఠ పరిమితి ఎకరాలు ఉండాలి. భూమి తీరు, వర్షస్థితి శాశ్వత అవావృష్టి స్థితి దృష్ట్యా ఇందులో మార్పు చేయవచ్చు

5. యంత్రాల ద్వారా సాగుబడి జరిగే వ్యవసాయ క్షేత్రాలకు మినహాయింపులను ఉపసంహరించుకోవాలి,

6. తేయాకు, కాఫీ రబ్బరు. ఏలకులు పండించే తోటల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమాలోచనలు జరిపి మినహాయింపులపై జాతీయ విధానం రూపొందించడానికి ముఖ్యమంత్రులతో చర్చించారు

వళ్ళ తోటల విషయంలోకూడా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఒక స్పష్టీకరణ జెసింది. కేవలం తోట మాత్రమే ఉన్నాలేక వ్యవసాయ భూమి కాక అదనంగా తోట ఉన్నా తోట విస్తీర్ణం రెండు హెక్టారు మించకుండా గరిష్ఠ పరిమితి విధించాలి తోటలకు భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం నుండి మినహాయింపులు అమలులో నున్న రాష్ట్రాలు పశ్చిమ బెంగాల్‌లో వర్తతిసి అనుసరిస్తూ మినహాయింపులను రద్దు చేయాలి.

గ్రామీణ ప్రజల శ్రేయోసాధన లక్ష్యానికి అనుగుణంగా భూసంస్కరణలు త్వరిత గతిని అమలు పరచాలన్న ప్రధాని ఉద్దేశాన్ని ముఖ్యమంత్రులందరికీ సూచించడమైంది

నేడు హైదరాబాదునుండి నిరుద్యోగ సమస్యపై కవితాగోష్ఠి ప్రసారం

హైదరాబాద్ ఏప్రిల్ 17

"నిరుద్యోగ సమస్య-యువకులు" అనే వృత్తంగా రేపు ఉదయం 7॥45 గంటలకు హైదరాబాదు వి నుండి యువవాణి కార్యక్రమంలో కవిగోష్ఠి ప్రసారమవుతుంది పాల్గొనే వారు కె శిరంగం భావనారాయణ కె మల్లికార్జున శర్మ, వి భీమయ్య.

సాయంత్రం 7-20 గంటలకు యువవాణి కార్యక్రమంలో ఇర్వలింగం విద్యార్థులు ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావుతో జరిపిన ఇంటర్వ్యూ ప్రసారం చేస్తారు

వీరేశలింగంఆదర్శాల సాధనకు కృషి: ముఖ్య విద్యామంత్రి సలహా

రాజమండ్రి, ఏప్రిల్ 17 (పి టి ఐ)

స్వర్గీయవీరేశలింగంపంతులు స్వయంగా ఒకసందర్భంలో అని విద్యామంత్రి భట్టంశ్రీరామమూర్తి గతరాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

ఆధునిక ఆంధ్రదేశం నిర్మాతలయిన వీరేశలింగం 124 వ జయంత్యుత్సవాలను ఆయన స్థాపించిన సంస్థలలో ఒకటయిన ఆనందగార్డెన్స్‌లో మంత్రి పారదోత్సవం చేశారు, వీరేశలింగం పంతులు విద్యావేత్త అని, సంఘసంస్కర్త అని, జాతీయవాది అని ఆయన అభివర్ణించారని ప్రతికారచయిత అని భట్టం శ్రీరామమూర్తి తెలిపారు

వీరేశలింగంపంతులుగారు ఏ ఆదర్శాల సాధనకు కృషిచేశారో, ఏ సాంఘికదోషాలు అన్యాయాలను నివారించడానికి శ్రమించారో ఆ నిమిత్తం ఇప్పుడు కూడా కృషి చేయవలసి ఉన్నదని ఇప్పుడుకూడా సమాజంలో ఆ దోషాలు లోపాలు ఉన్నాయిని రాష్ట్ర విద్యామంత్రి అన్నారు.

వీరేశలింగం జయంత్యుత్సవాల కమిటి చైర్మెన్ జిల్లా కలెక్టర్ అయిన ఎల్ మాలకొండయ్య జయంత్యుత్సవాలకు అధ్యక్షత వహించారు. వచ్చే సంవత్సరమైనా వీరేశలింగం సంస్కరణ తపాలా బిళ్ళను విడుదల చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని జిల్లా కలెక్టర్ సూచించారు

రాష్ట్రపతి శ్రీ వి వి గిరి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కుందూరాయిదేశాయి, కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవయ్య రాష్ట్ర మంత్రులు పరిషత్ నాయకులతోసన్నిహిత సంబంధం ఉన్న పోలీసు అధికారులు ఈ దారుణ సంఘటన జరుగుతుందగా కేవలం చూస్తూ ఉండుకున్నారనీ. అందువల్ల ఆర్ ఎస్ ఎస్‌ను ప్రభుత్వం నిషేధించాలనీ, ఈ సంఘటనను నివారించలేకపోయిన పోలీసు అధికారులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు

మృతుడైన జార్జిరెడ్డి అత్యంతశాంతికాముకుడనీ సమావేశం రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది.

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ అత్యుదయ రచయితల సంఘానికి చెందిన శ్రీ ఆర్. కృష్ణమూర్తి జార్జిరెడ్డి గృహాన్ని సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తంచేశారు

ఈ దారుణ సంఘటనకు కారణమైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ కోరారు

మృతుడైన జార్జిరెడ్డి సంస్కరణార్థం విశ్వవిద్యాలయ విద్యార్థులు ఏటా ఉత్తమ విద్యార్థికి ఒక బంగారు పతకాన్ని ఇవ్వాలని మూడు రోలింగ్ బోర్డులు నిర్వహించాలనీ నిశ్చయించారు యూత్ కాంగ్రెస్ పక్షాన రెండువేల రూపాయల విరాళాన్ని కూడా సమావేశంలో ప్రకటించారు

అమెరికా దాడులు

(4వ పేజీ తరువాయి)

బాంబులు వేయడంవల్ల అనేకమంది మరణించారని ఉత్తర వియత్నామ్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్ నేడు అమెరికా చర్యను తీవ్రంగా ఖండిస్తూ, పారిస్ శాంతి చర్చలను భగ్నం చేయడానికి అమెరికా ఈ చర్య తీసుకున్నదని విమర్శించింది

అమెరికా ఇప్పుడు బాంబుల దాడుల్ని ఆపి పారిస్ శాంతి సమావేశాల్ని పునః ప్రారంభించి రహస్యచర్చలను మళ్ళీ మొదలు పెట్టవచ్చునని ఉత్తర వియత్నామ్ ప్రకటించింది.

మాస్కో: హెహాంగ్ రేవుపై అమెరికా దాడులవల్ల సోవియట్ నౌకా నాలుగింటికి నష్టం జరిగినట్టు సోవియట్ యూనియన్ ఆరోపించినది. అమెరికా రాయబారిని పిలిపించి విదేశాంగ మంత్రిత్వశాఖవారు తీవ్ర ఆక్షేపణ తెలిపినట్టు 'టాస్' ప్రకటించింది

దక్షిణ వియత్నామ్‌ను బలపరుస్తూ అమెరికా చేపట్టే ప్రయత్నంలోనే దానిని అమెరికా సాగనివ్వబోదని విదేశాంగమంత్రి శ్రీ రోజర్స్ స్పష్టం చేసారు

ఇప్పుడు ఉత్తర వియత్నామ్ ప్రారంభించిన దాడులు విజయవంతంకాలేదని కూడా ఆయన అన్నారు

దాడులను మరింత తీవ్రంచేసే సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 17 (ఎపి)

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులను మరింత తీవ్రం చేయవచ్చునని అమెరికన్ అధికారి ఒకరు నిన్న ఇక్కడ సూచనప్రాయంగా చెప్పారు

హెహాంగ్ సమీపాన నిన్న జరిపిన దాడులు ప్రధానంగా ఇందన నౌకాస్థావరాల ధ్వంసం చేయడానికి ఉద్దేశించినవేనని, ఇక ముందు రాజధాని కేంద్రాలనూ ఆయుధగుహలనూ పాంతంలోని కేంద్రాలనూకూడా ధ్వంసంచేయడానికి విమానదాడులు జరపే అవకాశం లేకపోలేదని అధికారుల ద్వారా తెలిసినది

చౌన్‌లై విజ్ఞప్తి

హాంకాంగ్ శాంతి చర్చలను తిరిగి వెంటనే ప్రారంభించవలసినదని ప్రధాని చౌ ఎన్‌లై నిన్న అమెరికాకు విజ్ఞప్తి చేసారు

విజయభాస్కరరెడ్డివిజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

ఉత్సారవి శ్రీ విజయభాస్కరరెడ్డి ఆరోపించారు

శ్రీ మొహమ్మద్ కస్సాయిలీ నామినేషను ప్రధానంగా కృషిచేసిన శ్రీవి నరసింహారావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి సరోదకతలతో కీలుబొమ్మగా ఉపయోగించడానికి అనుకూల పూర్తి అవకాశమిస్తున్నారని శ్రీ రెడ్డి ఆరోపించారు.

ఎన్నికలకుముందు, ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవి నీ సి. అర్జునుడు అనేక పోట్ల బాధ్యతారహితమైన చేష్టలు ప్రకటనలుచేయడం అందాల విశ్వాసాలు కలిగించడంద్వారా ఇన్నాళ్ళు అమలుకు వచ్చి నిర్మించిన పారిశ్రమకని సీటు కాల్చేసారని ఆయన అన్నారు.

శ్రీ రెడ్డి ఇదివలిదాకా ఎ పి సి. సి. ఉపాధ్యక్షుడుగాను. ఎ ఐ. సి. సి సభ్యుడుగాను ఉన్నారు

కనీసం నోటినుంచి నంజాయిపిచ్చుకొనడానికికూడా అవకాశ మివ్వకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.

ఒక సీనియర్ కాంగ్రెస్‌వాదిని నేను మించి రాష్ట్ర రాజకీయ పరిణామాలపై దర్యాప్తు జరపించాలని ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, కాంగ్రెస్ అధ్యక్షునివర్గానికి విజ్ఞప్తిసారు ని ప్పా పి కమైన విచారణ జరపించనట్లయితే ప్రత్యర్థుల రాజకీయ వ్యక్తిత్వాలను అతమంచించడానికి కుట్రవన్నిన అనలు దోషులబయట పడగలరని ఆయన అన్నారు

ఇంత త్వరపడి నస్సెన్సనీకు పూనుకోవడానికి కారణం తమ లోపాలను కప్పిపుచ్చడానికి రాష్ట్ర సమస్యలనుండి ప్రజల దృష్టిని మళ్ళించడానిం వారు పడిన తాపత్రయమని ఆయన అన్నారు

శ్రీ ఇస్మాయిల్ అస్వంతమాత్రాన లేదా శ్రీ నరసింహారావు తన సొంత స్నేహితులను తృప్తిపరచడానికి అనుకొన్నంత మాత్రాన తమ అభివృద్ధి నిరోధకులు పోనని, రాష్ట్ర కాంగ్రెస్ తిప సంక్షోభాలనే దుర్కొంటున్నప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా స్వాంతశక్తులు ఏకమైనప్పుడు తాను నిర్వహించిన పాత్రను ఆంధ్రా రాజకీయాలలోగిన జారిపోయారు అ పా ధం దేనుకో లోరని శ్రీ విజయ భాస్కరరెడ్డి అన్నారు

తమను అభివృద్ధి నిరోధకులని శ్రీ నరసింహారావు తన మీసిని అర్జునుడు పోట అనివిమర్శించారని శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం 11 లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టినదని, హరిజనులను పెద్దయెత్తు భూములకు భారీయెత్తున ఇళ్ళు కట్టించినదని, వెనుకబడిన తరగతులకు ఉద్యోగాల రిజర్వేషన్ పద్ధతి ప్రవేశపెట్టినదని, గరిష్ఠ సీలింగు చట్టాన్ని అన్ని మినహాయింపులను రద్దు చేయించినదని శ్రీ నరసింహారావు ప్రభుత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంకంటే అధికమైన వర్గాలకు ఎక్కువ మేలు చేకూర్చినట్లయితే సంతోషిస్తానని శ్రీ రెడ్డి అన్నారు

తన స్వంతజిలాలనుండి నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారని పోటీలేకుండా ఇయడానికి తానెంతగా కృషిచేసానో అందరికీ తెలిసినదేనని రెండుస్థానాలు మాత్రమే పోయినాయని, ఆ రెండుస్థానాలలో ఓడిపోయిన వారు తన మిత్రులని ఆయన తెలిపారు. వారిని ఓడించినవారి మంత్రివర్గంలో ఉన్నత స్థానాలు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు

"శ్రీ నరసింహారావు ఆయన పార్టీకి వర మిత్రులు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ఎన్నికలలో పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడారని ఇటీవలి ఎన్నికలలో దెబ్బతిన్నవారు బాలామంది పిర్యాదులు చేసారు న్యాయం అందరికీ సమానంగా జరగాలి అధికారంలో ఉన్నంతమాత్రాన ఎవరికీ మినహాయింపు ఉండరాదు" అని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు

శ్రీ నరసింహారావు రాజ్యసభ ఎన్నికలలో గెలిచిన ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులలో ఒకరిని పోత్సహిస్తే ఆయనమంత్రి పదవిలోఉన్న మరో ముఖ్యుడు గెలవలేకపోయిన మరో ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిని రంగంలోకి దూకవలసిందని పురమాయించిన మాటకూడా బాలామందికి తెలిసినదనని ఆయన అన్నారు

క్రీడాభూమి

రక్షణనిధి క్రికెట్ ఫైనల్‌లో 'రెస్ట్ ఆఫ్ ఇండియా' గెలుపు

బొంబాయి, ఏప్రిల్ 17 (పి టి ఐ)

"విక్టోరియన్ ఇండియా" రెండవఇన్నింగ్స్‌లో 210 పరుగులు మాత్రమేచేసి అంతా అవుటైన కారణంగా 167పరుగుల తేడాతో "రెస్ట్ ఆఫ్ ఇండియా" జట్టు గెలుపొందింది

విక్టోరియన్ జట్టు 408 పరుగులు చేసి ఉంటే విజయాన్ని పొందించి ఉండేది

ఆట ముగియవలసిన సమయం కంటె 67 నిమిషాల ముందుగానే "విక్టోరియన్" జట్టులో అంతా అవుట్ అయ్యారు

విక్టోరియన్ ఇండియా జట్టు నేడునరిగా ఆడలేకపోయారు

అంతకుముందు జరిగిన రక్షణ నిధి ఆటలురెండింటిలోనూ విక్టోరియన్ఇండియా ఎలెవన్ జట్టు గెలుపొందింది

సంస్కృత విశ్వవిద్యాలయం

ఆర్యా,

ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీ పి వి నరసింహారావుగారి మంత్రి వర్గం ఏర్పడం తర్వాత తీసుకున్న ప్రధాన నిర్ణయాలలో సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన ఒకటి వచ్చే జూలైనుంచే ఈ విశ్వవిద్యాలయం ప్రారంభం కావచ్చనీ, రాష్ట్రంలోని పాఠ్యశాలలన్నిటి దానికి అనుబంధ శాఖాలలుగా ఉండిలోతాయనీ ఇటీవల కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయి ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక, నిరుద్యోగాది సమస్యల నడుచి సంస్కృతం కోసం ప్రాచ్య భాషలకోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం భూనుకోవటం ఎంతవరకూ సమంజసమూ ఉచితమూ ఆలోచించవలసిన విషయం ఎక్కడ రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల ఆర్థిక పరిస్థితి అతిదీనంగా ఉంది ప్రభుత్వం వాటికి సహాయంచేసే స్థితిలో ఏమాత్రం లేదు. రాష్ట్రంలోని వివిధ కళాశాలలోని ఉపాధ్యాయులకు ఇతర రాష్ట్రోద్యోగులతో సమానంగా కిరువుదత్యం, ఇంటి అద్దెలవెన్సు మొదలైనవి ఇవ్వటానికి కూడా ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటున్నారు కొన్ని హైస్కూళ్లలోని స్కూళ్లలో ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు లభించలేదనే వార్తలు పత్రికలలో సాధారణంగా వస్తూనే ఉంటాయి ముఖ్యంగా ప్రాచ్యకళాశాలలో ఈ మధ్య స్కెచ్చన్నవుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా స్వాంతశక్తులు ఏకమైనప్పుడు తాను నిర్వహించిన పాత్రను ఆంధ్రా రాజకీయాలలోగిన జారివ్వడం అ పా ధం దేనుకో లోరని శ్రీ విజయ భాస్కరరెడ్డి అన్నారు

తమను అభివృద్ధి నిరోధకులని శ్రీ నరసింహారావు తన మీసిని అర్జునుడు పోట అనివిమర్శించారని శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం 11 లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టినదని, హరిజనులను పెద్దయెత్తు భూములకు భారీయెత్తున ఇళ్ళు కట్టించినదని, వెనుకబడిన తరగతులకు ఉద్యోగాల రిజర్వేషన్ పద్ధతి ప్రవేశపెట్టినదని, గరిష్ఠ సీలింగు చట్టాన్ని అన్ని మినహాయింపులను రద్దు చేయించినదని శ్రీ నరసింహారావు ప్రభుత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంకంటే అధికమైన వర్గాలకు ఎక్కువ మేలు చేకూర్చినట్లయితే సంతోషిస్తానని శ్రీ రెడ్డి అన్నారు

తన స్వంతజిలాలనుండి నలుగురు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారని పోటీలేకుండా ఇయడానికి తానెంతగా కృషిచేసానో అందరికీ తెలిసినదేనని రెండుస్థానాలు మాత్రమే పోయినాయని, ఆ రెండుస్థానాలలో ఓడిపోయిన వారు తన మిత్రులని ఆయన తెలిపారు. వారిని ఓడించినవారి మంత్రివర్గంలో ఉన్నత స్థానాలు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు

"శ్రీ నరసింహారావు ఆయన పార్టీకి వర మిత్రులు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ఎన్నికలలో పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడారని ఇటీవలి ఎన్నికలలో దెబ్బతిన్నవారు బాలామంది పిర్యాదులు చేసారు న్యాయం అందరికీ సమానంగా జరగాలి అధికారంలో ఉన్నంతమాత్రాన ఎవరికీ మినహాయింపు ఉండరాదు" అని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు

శ్రీ నరసింహారావు రాజ్యసభ ఎన్నికలలో గెలిచిన ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థులలో ఒకరిని పోత్సహిస్తే ఆయనమంత్రి పదవిలోఉన్న మరో ముఖ్యుడు గెలవలేకపోయిన మరో ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిని రంగంలోకి దూకవలసిందని పురమాయించిన మాటకూడా బాలామందికి తెలిసినదనని ఆయన అన్నారు

సంస్కృత విశ్వవిద్యాలయం

ఆర్యా,

ఆంధ్ర ప్రదేశ్‌లో శ్రీ పి వి నరసింహారావుగారి మంత్రి వర్గం ఏర్పడం తర్వాత తీసుకున్న ప్రధాన నిర్ణయాలలో సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన ఒకటి వచ్చే జూలైనుంచే ఈ విశ్వవిద్యాలయం ప్రారంభం కావచ్చనీ, రాష్ట్రంలోని పాఠ్యశాలలన్నిటి దానికి అనుబంధ శాఖాలలుగా ఉండిలోతాయనీ ఇటీవల కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయి ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక, నిరుద్యోగాది సమస్యల నడుచి సంస్కృతం కోసం ప్రాచ్య భాషలకోసం ప్రత్యేకంగా ఒక విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం భూనుకోవటం ఎంతవరకూ సమంజసమూ ఉచితమూ ఆలోచించవలసిన విషయం ఎక్కడ రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల ఆర్థిక పరిస్థితి అతిదీనంగా ఉంది ప్రభుత్వం వాటికి సహాయంచేసే స్థితిలో ఏమాత్రం లేదు. రాష్ట్రంలోని వివిధ కళాశాలలోని ఉపాధ్యాయులకు ఇతర రాష్ట్రోద్యోగులతో సమానంగా కిరువుదత్యం, ఇంటి అద్దెలవెన్సు మొదలైనవి ఇవ్వటానికి కూడా ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటున్నారు కొన్ని హైస్కూళ్లలోని స్కూళ్లలో ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలు లభించలేదనే వార్తలు పత్రికలలో సాధారణంగా వస్తూనే ఉంటాయి ముఖ్యంగా ప్రాచ్యకళాశాలలో ఈ మధ్య స్కెచ్చన్నవుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా స్వాంతశక్తులు ఏకమైనప్పుడు తాను నిర్వహించిన పాత్రను ఆంధ్రా రాజకీయాలలోగిన జారివ్వడం అ పా ధం దేనుకో లోరని శ్రీ విజయ భాస్కరరెడ్డి అన్నారు

తమను అభివృద్ధి నిరోధకులని శ్రీ నరసింహారావు తన మీసిని అర్జునుడు పోట అనివిమర్శించారని శ్రీ బ

భిక్షాటన నిరోధానికి త్వరలో చట్టం

విజయవాడ సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి కృష్ణారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఏప్రిల్ 17

భిక్షాటనను నిరోధించడానికి చట్టం రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు చెప్పడం జరిగింది.

భిక్షగాళ్ల సంఖ్య, భిక్షాటన మన రాష్ట్రములో అనుదినం పెరిగిపోతున్నదని రాష్ట్ర పురోగతికి ఇది అడ్డం వస్తున్నదనీ ఆయన అన్నారు.

కృష్ణా జిల్లా నుండి ఎన్నికైన శాసన సభ్యులకు సన్మానం చేయడానికి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధముగా అన్నారు.

భిక్షుక గృహాలు ఏర్పాటు చేయడానికి ఉదారంగా పరిశీలిస్తే కృషి చేయాలని దాతలకు ముఖ్యంగా విజయవాడలోని వరక ప్రముఖులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆచార్య తిరుమలకావ్యం "చక్రార పంక్తిరివ" ఆవిష్కరణ

హైదరాబాదు ఏప్రిల్ 17

స్థానిక టెఎంసిఎ హాలులో శ్రీ ఆచార్య తిరుమల రచించిన "చక్రార పంక్తిరివ" అనే కావ్య ఆవిష్కరణ జరిగింది. శ్రీ యం. గోపీశంకర్ ప్రార్థన చేశారు. శ్రీ ఎస్. వి. రామారావు ప్రముఖుగా వ్యవహరించారు.

సభాధ్యక్షులు శ్రీ తిరుమల రామచంద్ర ఆచార్య తిరుమల తన ప్రసంగాన్ని "చక్రార పంక్తిరివ" అని పేరు పెట్టడం సమంజసంగా ఉందని. కవి వయసున చిన్నవాడైనా పద్యాలు మాత్రము లాటి దేరిన కవుల పద్యాల్లా ఉన్నాయని ప్రశంసించారు.

కావ్యాన్ని ఆవిష్కరించి శ్రీ కవ్వగంటల లక్ష్మణాచార్య పద్యాలంటే ఏవగింపు కలుగుతున్న ఈ రోజులో లక్షణ బద్ధమైన 'చక్రార పంక్తిరివ'ని ఆవిష్కరించడం తమకెంతో సంతోషంగా వుందని చెప్పారు.

శ్రీ ఆచార్య తిరుమల తన కృతిని శ్రీ వేమూరి ఆంజీకా చరణశర్మగారికి మధువర్కాలతో అంకితం చేశారు. కృతిభరరసుని మధువర్కాలతో సన్మానించారు.

కావ్యాన్ని సమీక్షిస్తూ శ్రీ దివాకర వెంకటావధానిగారు ఆచార్య తిరుమల వ్రాసిన పద్యాలు తమని ముగ్ధుల్ని చేశాయని, కవికి ధారా శుద్ధి, భావపుష్టి, సమాన మైన నైపుణ్యం వున్నాయని, తమకు విశిష్టమైన కవి ముందు ముందు బృహత్కావ్యాల్ని వెలువరించి సాహిత్యసేవ చేయవల్సిందని చెప్పి దీవించారు.

కృతికర్త ఆచార్య తిరుమల కృతజ్ఞతలు తెల్పుతూ "అవధానిగారు వెలిగించిన దీపాల్లో తానొకణ్ణని. తనవెలుగు భావి తరానికి చూపి ముందుకు నడిపిస్తానని" అన్నారు.

శ్రీ యస్. వి. రామారావు వందన సమర్పణతో ఆచార్య తిరుమల రచించిన కావ్యగానే శ్రీ ఆచార్య తిరుమల తానే కొన్ని పాటలు శ్రీ గొపీశంకర్ అండ్ పార్టీగానం చేశారు. తర్వాత తారక రామారావు రచించిన "వరుడు కావాలి" ఏకాంకిక ప్రదర్శించబడింది. జలగణమనతో కార్యక్రమం పూర్తయింది.

అమీర్‌పేట నవయువక సేవాదళ్ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

అమీర్‌పేట నవయువక సేవాదళ్ ఎన్నికలు ఇటీవల శ్రీ డి యాదగిరి అధ్యక్షతన జరిగాయి. నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు కె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎస్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి మల్లేశ్, ఉపకార్యదర్శి డి రాములు, సాంస్కృతిక కార్యదర్శి కె గోపాల్, కోశాధికారి కె నరహరి, కె శ్రీనివాస్, డి శంకర్, కె శాంతికుమార్, డి బాలరాజ్, బల్వంతరెడ్డి, ఎస్ రాములు, వి కె సుదర్శన్, ఆర్ బ్రహ్మానందం.

డాక్టర్ చౌహాన్
జి. డి. రాజ్‌పూత్‌ను సంప్రదించండి

48 సంవత్సరాలు, ప్రపంచ ఖ్యాతిగాంచిన వైద్యులు (గవర్నమెంట్ రిటైర్డు) శ్రీ పురుషుల అంతరంగిక వ్యాధుల చికిత్సలో సిద్ధహస్తులు నూతన శక్తిని పొందడానికి శాస్త్రీయమైన చికిత్సపొందండి సమయాలు ఉ॥ 8 నుంచి మ॥ 1-00 వరకు 4-00 నుంచి రాత్రి 9 గంటలవరకు సేవనీయగలవు కలవండి

కుల్దీప్ మెడికల్ హాల్
Estd: 1947
ముక్తరంఖాహిరోడ్ మొజంజాహి మార్కెట్ వద్ద, ప్రీమియర్ టైర్స్ ఎదుట
హైదరాబాద్, ఫోన్: 52237.

అశ్వాపురంలో ఆయుర్వేద ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం ఏప్రిల్ 17

ఇక్కడికి సుమారు 15 మైళ్ళలో జూరంపాడు సమితికి చెందిన అశ్వాపురంలో రూ 21,500/-తో నిర్మించబడిన ఆయుర్వేదిక్ ఆసుపత్రి భవనానికి ఆయుర్వేద శాఖ డైరెక్టరు శ్రీ టి శివచంద్ర ప్రారంభోత్సవం చేసారు.

పారంభిస్తూ యీ చిన్న ఆసుపత్రి అభివృద్ధిలో తాను శ్రద్ధతీసుకొనగలనని హామీ యిచ్చారు.

అశ్వాపురంలో, గ్రామ ప్రజల సహకారంతో యీ ఆసుపత్రి భవన నిర్మాణం జరిగింది. గ్రామస్థులు అర ఎకరం స్థలం భవనానికి దానం చేసారు. సుమారు రూ 21,500/- చందాలతో భవన నిర్మాణాన్ని జరిపించారు.

జరిగిన సమావేశానికి కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి అధ్యక్షత వహిస్తూ జూరంపాడు ఎల్లందు తాలూకాలు వెనుకబడియున్నట్లున్నను వాటిని అభివృద్ధి చేయుటలో తాను శాయశక్తులా కృషి చేయగలనని ఉద్ఘాటించారు.

నిర్మించబడిన ఆసుపత్రిలో మందుల కొనుగోలుకు రూ 2000/-లున్ను, అదనపు వసతుల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ 5000/-లు కలెక్టరు మంజూరు చేసారు.

శ్రీ పార్థసారథి మాట్లాడుతూ ఏటూరు నాగారం రోడు బయ్యారం వరకు పూరి చేసేందుకు రూ 500000/- అశ్వాపురం నుండి గోంటిగూడెంవరకు రోడ్డు నిర్మాణానికి రూ 1 40 000/-లు జూరంపాడు సమితిలో కేప్ స్కీంగాలో బావుల తవ్వకానికి రూ 1 00 000/-లు మంజూరు చేసినట్లు తెలియజేసారు.

ముందుగా 33 జతల ఎద్దుతో, మేళతాళాలతో అశ్వాపురం గిరిజనులు, ఆబాలగోపాలం, గిరిజనేతరులు, ఊరేగింపు శ్రీ పార్థసారథిగారికి మనపైన స్వాగతాన్ని అందజేసారు.

డాక్టర్ రాములు వందన సమర్పణ చేసారు.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు మౌలికమైన మార్పుల ఆవశ్యకత

మితవాద కమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (పిటిఐ)

'ఆర్థిక స్వాతంత్ర్య' సాధనకు "మౌలికమైన వ్యవస్థాపకమైన మార్పులు" అవసరమని మితవాద కమ్యూనిస్టు పార్టీ నిన్న పేర్కొన్నది.

"మౌలికమైన భూసంస్కరణలు గుత్తాధిపత్య సంస్థల జాతీయకరణ" మున్న గు దర్శనాన్ని ప్రవేశపెట్టనుంద 'ఆర్థిక స్వాతంత్ర్యం' 'గరీబీ హటావో' తదితర ఆశయాలను సాధించడం సాధ్యంకాదని పార్టీ జాతీయమండలి ఒక తీర్మానంలో అన్నది. గుత్తసంస్థల విషయంలో ప్రభుత్వం చర్యగైకొనడంలో వెనుకంజవేస్తున్నదని అందులో విమర్శించారు.

విశాఖపట్టణంలో "బుల్లెమ్మ బుల్లోడు" శత దినోత్సవం

విశాఖపట్టణం, ఏప్రిల్ 17

"బుల్లెమ్మ బుల్లోడు" తెలుగు చిత్రం శత దినోత్సవం నిన్న ఇక్కడి ప్రభాత్ టాకీస్‌లో వైభవంగా జరిగింది. గృహనిర్మాణ శాఖామంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ అధ్యక్షత వహించారు. శ్రీమతి ఇందిరా శ్రీనివాసన్ ఈ చిత్రంలో కథానాయకుడుగా నటించిన శ్రీ చలంకు ఇతరులకు టాపీలు బహూకరించారు.

పోలీసు డిప్యూటీ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ జనరల్ శ్రీ శ్రీనివాస్ కూడా ఈ సభలో పాల్గొన్నారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ ఈ సభలో ప్రసంగిస్తూ విశాఖపట్టణం చుట్టూ రమణీయమైన ప్రకృతి దృశ్యాలు, కొండలు సముద్రతీరము గలదు కాబట్టి ఇక్కడ సినిమా పరిశ్రమ నెలకొల్పి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పారిశ్రామికులకు సూచించారు.

కవి దాశరథి సంభాషణల రచయిత రాజశ్రీ కుమారి విజయలలిత కుమారి రోజారాణి శ్రీ మిక్కిలినేని శ్రీ ధూళిపాళ సంగీత దర్శకుడు సత్యం ప్రభృతులు ప్రసంగించారు.

హెడ్మాస్టర్లు అకౌంట్ టెస్ట్ ఫలితాలు

HYDERABAD, April 17.

The following is the provisional list of registered numbers of candidates who have been declared to have passed the Account's Test for Headmasters and Headmistresses of Secondary and Training schools conducted by the Commissioner for Government Examinations, Andhra Pradesh, Hyderabad during December 1971

5 8 9 19 21 25 27 30 31 34 37 55 56 57 61 64 70 77 79 80 81 82 89 92 93 95 96 97 98.
104 5 8 14 15 16 21 22 23 24 25 26 28 30 35 37 38 39 40 41 44 45 46 47 48 51 55 56 65 68 71 73 75 79 80 81 82 84 86 86-B 86-E 86-F 88 98.
204 10 12 17 23 28 32 33 34 45 48 51 52 53 57 59 62 64 66 68 69 72 75 79 82 84 96 97 98 99.
306 11 13 16 17 22 27 29 34 43 48 51 56 59 61 63 66 69 71 73 78 80 85 87 88.
406 13 18 19 21 27 28 31 32 33 45 47 53 59 67 76 83 84 87 91 94 96
501 02 03 04 07 08 15 19 28 41 42 44 47 49 50 52 54 55 56 62 65 66 68 86 94 95.
604 10 13 15 18 23 26 28 29 33 45 50 53 63 64 68 71 72 74 75 77 78 80 81 82 83 87 90 94 96 97.
702 04 05 12 14 22 30 33 34 38 39 47 63 68 69 71 78 87 88 90 97.
805 07 13 15 16 17 20 21 23 24 27 33 38 40 53 54 68 69 75 84 85 94.
900 05 08 09 15-C 24 28 34 44 50 65 66 70 75 76 80 84 90 91 92 96.
1001 3 4 7 13 19 27 33 39 40 41 53 54 91 92 95 96.
1100 3 4 5 6 12 14 16 24 58 63 66 67 70 71 74 96 98.
1200 7 10 12 13 14 15 18 23 30 42 49 51 56 57 60 61 67 80 88 89 1308.

Compartmental

10 11 13 18 33 43 49 50 51 54 67 84 91.
107 13 17 20 27 29 31 43 54 57 58 59 60 61 64 66 67 72 74 76 78 83 86-A 86-C 89.
202 03 06 08 09 13 14 18 19 20 24 27 31 35 38 47 61 65 71 93.
310 12 25 32 37 55 60 65 72 77 84 89 92.
425 30 34 42 44 65 66 68 74 89 92
510 12 26 32 33 43 45 76 80 82 89 91.
601 09 14 17 20 24 31 35 39 40 51 57 84 89.
703 19 37 40 41 48 50 82 83.
801 30 49 57 63 70 93 95 96.
910 20 29 36 41 46 48 52 59 61 69 97 99.
1020 47 58 59 62 86.
1119 40 41 53 56 61 64 91 94 95.
1201 04 08 17 27 31 32 36 40 69 96.

Passed in paper I only

1 2 12 17 24 28 52 76 78 86.
112 18 63.
239.
318 26 40 52 54 57 64 68 74 79 86 93 95 97 98.
410 12.
621 46 65 66 69 70 79 92 93 95 98.
761 65 66 72 75 89.
802 09 14 26.
911 14 17 19 21 25 26 27 40 47 57 67 71 77 79 98.
1000 2 5 12 16 17 31 32 42 43 44 46 56 57 60 64 66 68 69 70 77 79 82 87 88 93 98
1102 07 08 09 10 13 15 22 29 30 37 55 75 97 99.
1202 21 35 52 53 59 62 63 72 73.

Passed in paper II only

4 16 22 23 29 38 39 62 68 74 90.
102 34 36 42 50 62 70 77 85 86-D 90 92 93 94 95 96 99.
201 11 15 21 22 25 36 40 42 43 46 54 58 63 73 74 76 80 87 89 91 92 95.
300 02 09 15 19 20 33 36 44 49 76 83.
403 04 20 22 24 26 35 41 43 46 49 50 51 52 55 56 62 63 69 70 71 73 75 77 79 80 82 85 90 95 98 99.
500 05 06 11 16 17 20 23 27 30 34 38 39 46 48 51 53 59 64 70 72 77 78 79 84 88 99.
607 08 27 41 42 52 54 55 56 58 59 61 62 86.
701 08 16 21 23 26 28 31 32 36 42 43 44 45 51 52 74 77 81 86 92 96.
804 11 25 28 37 39 41 43 45 46 47 51 58 62 64 65 74 76 81 87 88 90 91 98.
902 04 06 12 13 16 38 49 63 74 78 81 82 86.
1134 36 42 45 46 52 54 62 72 73
1008 10 14 25 26 36 85.
76 77 82 85 87 90.
1216 50 97.
1300 1305.

The next examination will be held in the month of August next, the due dates fixed for the payment of fees is June 2, 72 without penal fee and upto June 9, 1972 with penal fee of Re. 1/- and the application forms has to reach the office through proper channel on or before June 16, 72. No application will be entertained after the lapse of the prescribed dates.

ఆలోపతితో సమానంగా వ్యాధులకు ఆయుర్వేదచికిత్స

దేశీయ వైద్యశాఖ డైరెక్టర్ శ్రీశివచంద్రవివరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, ఏప్రిల్ 17

రావంలో ఆయుర్వేదం, యూనానీ, హోమియో వైద్య విధానాలు ప్రోత్సహించేందుకు దేశీయ వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ టి శివచంద్ర చెప్పారు. ఉస్మానియా, ఆంధ్ర యూనివర్సిటీలు ఇదేశ డిగ్రీ కోర్సులను నిర్వహిస్తున్నాయనీ. మూడేళ్ల పట్టభద్రానంతర కోర్సు కూడా కలదనీ ఆయన వివరించారు.

ఈ మూడు వైద్య విధానాలలో చికిత్స సాగించే 180 వైద్యశాలలు నాలుగు పెద్ద ఆస్పత్రులు మన రాష్ట్రంలో కలవని ఆయన చెప్పారు.

ఈ మూడు వైద్యవిధానాల విశిష్టతను గురించి చెబుతూ కీళ్ల బాధలు, పరేశానుభూతులు, మానసికవ్యాధులను ఆయుర్వేదవిధానంలోని పంచకర్మ పద్ధతితో సమర్థంగా చికిత్స చేయవచ్చుననీ, పక్షవాతాన్ని, కొన్నిరకాల గుండె జబ్బులనునయంచేయడానికి యూనానీ వైద్యవిధానంలో మంచి ఔషధాలుకలవనీ, నిరంతరంగా ఉన్న తలనొప్పిని నిర్మూలించడంలో మిగతా విధానాలు విఫలంకాగా హోమియో మందులతో ఈ బాధ మటుమాయమైపోయినదని ఆయన చెప్పారు.

పురుష సంతానం

పురుషసంతానం లేనివారికి పురుష సంతానం ప్రసాదించడానికి ఆయుర్వేద ఔషధం కలదని శ్రీ శివనంద చెప్పారు. ఒక ప్రత్యేకమైన మూలికతో తయారు చేసిన ఔషధాన్ని నెలకొకసారి మూడు సారు పుచ్చుకుంటే పురుషసంతానం కలుగడం ఖాయమని: అయన చెప్పారు.

భూవసతి గరిష్ఠ పరిమితి సవరణబిల్లుమధ్యప్రదేశ్ అసెంబ్లీకి సమర్పణ

భోపాల్, ఏప్రిల్ 17 (యు ఎన్.ఐ.)

భూమతాల గరిష్ఠ పరిమితి సవరణ బిల్లును మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేఠీ నేడు రాష్ట్ర విధానసభలో ప్రవేశపెట్టారు.

ఈ కొత్త ఎకరం కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఒక యూనిట్ 10 ఎకరాలకు మించి భూమి ఉంచుకోడానికి వీల్లేదు.

భార్యాభర్త, లేక భార్యాభర్తలు ఒక బిడ్డ గల కుటుంబం 12ఎకరాల భూమిని ఉంచుకోవచ్చు.

నలుగురు సభ్యులు గల కుటుంబం 14ఎకరాలను ఐదుగురు సభ్యులుగల కుటుంబం 16ఎకరాలను ఉంచుకోవచ్చు.

ఐదుగురు సభ్యుల కంటె ఎక్కువ మంది సభ్యులు గల పరివారం 18ఎకరాల భూమి ఉంచుకోవచ్చు.

సైనిక పరిషత్తులో శిక్షణకు ప్రవేశపరీక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

డెహరాడూన్‌లోని భారత సైనిక పరిషత్తులో 1973 జూలైలో ప్రారంభంకానున్న 56వ శిక్షణ తరగతులలో అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషను కొన్ని నిర్దిష్ట కేంద్రాలలో ఈ సంవత్సరం నవంబరు 7వ తేదీనుంచి పరీక్షలు నిర్వహిస్తుంది. 1973 జూలై 1వ తేదీ నాటికి 18-21 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు మాత్రమే ఇందుకు దరఖాస్తు చెయ్యాలి. జూన్ 12వ తేదీలోగా దరఖాస్తులు ఈ కమీషన్‌కు పంపుకోవాలి.



బ్యాటరీ తొందరను మరువండి

అదియెంతయు నిజము. ముమ్మందు తొందరలుండవు. తొందరలుకలుగుననుభయము కూడ వుండదు. అంకో బ్యాటరీ వమ్మినంటులా పనిచేస్తుంది. మీ డ్రైవింగు ఆనందదాయకము చేస్తుంది.

బ్యాటరీ పరిశ్రమలో మార్గదర్శకులైన అంకో బ్యాటరీస్ సంస్థ ప్రతి బ్యాటరీని, ఆధునిక సాంకేతిక విజ్ఞానము, ఖచ్చితమైన నాణ్యతానుభవము, యిక అన్నిటిని మించిన సుమారు నాలుగు దశాబ్దాల అనుభవమును మేళవించి తయారు చేస్తున్నారు. మీ యవసరాలకు తగిన రీతిగా అంకో బ్యాటరీ లభిస్తుంది. ఉత్తమమైన అంకో బ్యాటరీనే వాడండి. అంకో బ్యాటరీలు దృఢంగా, దీర్ఘకాలము పనిచేస్తాయి.

అంకో బ్యాటరీస్ లిమిటెడ్,
యూనిటీ బిల్డింగ్స్, బెంగుళూరు-2.

AMAC (B) AM-98 TEL

రీజనల్ ఆఫీసు: 158, మౌంట్‌రోడ్ మద్రాసు-2 ఫోన్: 81221 Grams: AMCOBAT
కోయంబత్తూర్ ఆఫీసు: 89, అవనాషిరోడ్, సెంట్రల్ పోస్టాఫీసు వద్ద, అన్నా విగ్రహం సెంటర్, కోయంబత్తూర్-18 ఫోన్: 24866 Grams: AMCOBAT
త్రిచూర్ ఆఫీసు: 320 అండ్ 322, రైల్వేస్టేషన్‌రోడ్, త్రిచూర్-1 (కేరళ) ఫోన్: 2595 Grams: AMCOBAT

మైసూరు రాష్ట్రం లాటరీ ఫలితాలు

33వ డ్రా 16-4-72 తేదీన జరుపబడింది

గొప్ప బహుమతి రు: 5,00,000

టికెట్ నెం: "ఇ యు" 1556504

ఇ ఆర్ సీరీస్

మొదటి బహుమతి రు. 1,00,000/-
1981394
రెండవ బహుమతి రు. 50,000/-
1061961
మూడవ బహుమతి రు: 10,000
1239335
నాల్గవ బహుమతి రు: 5,000/-
1229309
ఐదవ బహుమతి రు: 1,000/-
(ఐదు బహుమతులు)
1214515 1822009 1898185 1042795 1788537
ఆరవ బహుమతి రు: 500/-
(ఏబది బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు ఐదు అంకెలతో అంతమవుతుంది
73115. 62725. 17725, 33410, 77484.
ఏడవ బహుమతి రు: 100/-
(ఐదు వందల బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు నాలుగు అంకెలతో అంతమవుతుంది
9391, 3721, 9503, 3337. 3361.
ఎనిమిదవ బహుమతి రు: 50/-
(వెయ్యి బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు మూడు అంకెలతో అంతమవుతుంది
215

ఇ ఎస్ సీరీస్

మొదటి బహుమతి రు. 1,00,000/-
1297377
రెండవ బహుమతి రు: 50,000/-
1629125
మూడవ బహుమతి రు: 10,000/-
1032697
నాల్గవ బహుమతి రు: 5,000/-
1662900
ఐదవ బహుమతి రు: 1,000/-
(ఐదు బహుమతులు)
1846595, 1365873, 1585304 1217384, 1367130
ఆరవ బహుమతి రు: 500/-
(ఏబది బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు ఐదు అంకెలతో అంతమవుతుంది.
50062, 02904, 71925, 33437 46446
ఏడవ బహుమతి రు: 100/-
(ఐదు వందల బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు నాలుగు అంకెలతో అంతమవుతుంది
3817, 3531, 8168. 9263, 6014
ఎనిమిదవ బహుమతి రు: 50/-
(వెయ్యి బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు మూడు అంకెలతో అంతమవుతుంది
200

ఇ టి సీరీస్

మొదటి బహుమతి రు: 1,00,000/-
1663543
రెండవ బహుమతి రు: 50,000/-
1478493
మూడవ బహుమతి రు: 10,000
1270284
నాల్గవ బహుమతి రు: 5,000/-
1707521
ఐదవ బహుమతి రు: 1,000/-
(ఐదు బహుమతులు)
1353507, 1063302. 1752793, 1913659 1238926
ఆరవ బహుమతి రు: 500/-
(ఏబది బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు ఐదు అంకెలతో అంతమవుతుంది
53721, 17665, 59992, 69433 66489
ఏడవ బహుమతి రు: 100/-
(ఐదు వందల బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు నాలుగు అంకెలతో అంతమవుతుంది
7465, 7326, 1995. 9117, 8315
ఎనిమిదవ బహుమతి రు: 50/-
(వెయ్యి బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు మూడు అంకెలతో అంతమవుతుంది
893

ఇ. యు సీరీస్

మొదటి బహుమతి రు. 1,00 000/-
1495484
రెండవ బహుమతి రు: 50 000/-
1119410
మూడవ బహుమతి రు: 10,000/-
1722111
నాల్గవ బహుమతి రు: 5,000/-
1720708
ఐదవ బహుమతి రు: 1,000/-
(ఐదు బహుమతులు)
1281760, 1986723, 1672593 1599488, 1575283
ఆరవ బహుమతి రు: 500/-
(ఏబది బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు ఐదు అంకెలతో అంతమవుతుంది
90493 69586, 57391 54233, 58760
ఏడవ బహుమతి రు: 100/-
(ఐదు వందల బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు నాలుగు అంకెలతో అంతమవుతుంది
6742, 1537, 5317, 1129. 2037
ఎనిమిదవ బహుమతి రు: 50/-
వెయ్యి బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు మూడు అంకెలతో అంతమవుతుంది
877

అయినా మీరే గెలుచుకుంటారు. ఎలా? బహుమతి అంకెకు ముందు వెనుక అంకెలు, ప్రతి సీరీస్‌లోని మొదటి నీరు బహుమతుల అంకెలు ముందు వెనుకవుండు అంకెలు. మీరు ఒక స్పెషల్ బహుమతి గెలుచుకుంటారు.

ఇ. వి. సీరీస్

మొదటి బహుమతి రు 1.00,000/-
1415662
రెండవ బహుమతి రు 50,000
1476460
మూడవ బహుమతి రు. 10,000
1754446
నాల్గవ బహుమతి రు 5,000/-
1907710
ఐదవ బహుమతి రు. 1,000/-
(ఐదు బహుమతులు)
1037698 1827884 1238619 1228357 1675101
ఆరవ బహుమతి రు. 500/-
(ఏబది బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు ఐదు అంకెలతో అంతమవుతుంది
04781, 52607. 31355 63606, 05181
ఏడవ బహుమతి రు 100/-
(ఐదు వందల బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు నాలుగు అంకెలతో అంతమవుతుంది
0657 1864 8208 9032 7189
ఎనిమిదవ బహుమతి రు. 50/-
(వెయ్యి బహుమతులు)
ప్రతి టికెట్ ఆఖరు మూడు అంకెలతో అంతమవుతుంది
287

కె. ఎమ్. బేరీ, డైరెక్టర్: మైసూర్ స్టేట్ లాటరీ

7-5-72 తేదీన జరుపబడనున్న 34వ డ్రాను ప్రకటిస్తున్నాము

మొదటి బహుమతి: రు. 1 లక్ష (ప్రతి సీరీస్‌లో)

రు: 6 లక్షల బహుమతులు

రెండవ బహుమతి: రు. 50,000/- (ప్రతి సీరీస్‌లో)

టికెట్ ధర రు. 1/- మాత్రమే

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
(లాటరీ విభాగం)
'మాడిపాడో', 36, కస్తూర్బా రోడ్, బెంగుళూరు-1. టెలిఫోన్: 36779
బ్రాంచీలు: మొదటి అంతస్తు, 34: అడ్డ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ పక్కన, టెలిఫోన్: 373363 & 370034
నెం. 25-1: 10వ. గోపాలన్ మార్కెట్, "పైన" ఫ్లోర్, కస్తూర్బా పార్క్‌ప్రక్క, టెలిఫోన్: 44565
తుమకూరు-1: 35-107, తంబుచెట్టి వీధి, టెలిఫోన్: 23692

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు సమీకృత పథకం

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (యు. ఎన్. ఐ)

గ్రామీణ ప్రాంతాలలో స్వయంశక్తిపై ఉపాధి అవకాశాలు కల్పించుకొనడానికి వ్యవసాయాన్ని విజ్ఞానశాస్త్రంగా అభివృద్ధి పరచడానికి రాష్ట్రపతి వి. వి. గిరి సమీకృత పథకాన్ని ఒకటి సిద్ధం చేశారు.

భూములను అభివృద్ధి పరచడం ద్వారా లాభసాటి ఉద్యోగాలు అనే శీర్షికతో రాష్ట్రపతి వి. వి. గిరి వ్రాసిన ఒక పుస్తకంలో ఈ సమీకృత పథకాన్ని మూడు దశలలో (ఒక్కొక్కటి రెండు సంవత్సరాలు) 15 సంవత్సరాలలో పూర్తి చేయవచ్చునని పేర్కొన్నారు. ఈ స్కీమును దేశంలోని ప్రతి ఒక జిల్లాలో అమలు పరచవచ్చును. దీని లో చెరపలవిన కుటుంబాలను ఎంపిక చేస్తారు.

ఈ స్కీములోని విశేషం సేద్యం చేసే భూములపై యాజమాన్యం రైతులది. కాని ఆ భూమిని వారు డబ్బు ఇబ్బందులవల్లనూ లేక ఇతర కారణాలవల్లనో విక్రయించుకొనడానికి మార్చిదిచేయడానికి వీలుండదు

నమిష్టి యాజమాన్యం సూత్రాన్ని పోత్సహించడానికి మొత్తం భూమిని ఒకే ఖండంగా పరిగణించి పెద్ద పెటున వ్యవసాయం చేయడం ద్వారా ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి స్వయం ఆధారిత వ్యవస్థగా వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు

వ్యవసాయాన్ని అన్నివిధాల అభివృద్ధి పరచడానికై కాలనీలనుఏర్పాటుచేయాలని శ్రీగిరి సూచించారు. ఇంతవరకు ప్రభుత్వం వివిధపథకాలను తాత్కాలికప్రాతిపదికపైననే ఈనమన్య పరిష్కారానికి అమలు పరచినదని అందువల్ల ప్రభుత్వంపై ఆధారపడటం అధికంగా పెరిగినదని శ్రీ గిరి తమ గ్రంథంలో అభిప్రాయపడినారు.

ఈస్కీముక్రింద ఎంపిక చేసిన జిల్లాలలో కొన్ని నిర్దిష్టస్థలాలలో నమూనా పథకాలను అమలు పరుస్తారు ఈ పథకాలను విజయవంతం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది.

కుటుంబానికి రెండు హెక్టారుచొప్పున రెండువందల కుటుంబాలకు ఒకేచోట 480 హెక్టారుభూమినిచూపాలనిదీనిలో 80 హెక్టారు స్థలం ఇండ్లకై కేటాయించాలని పాఠశాలలు రోడ్లు పారిమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పరచాలని సేద్యపు నీటి సౌకర్యాలు లేనిచోట మెట సేద్యం కొరకు కూడా ఈ పథకాన్ని అమలుపరచవచ్చని శ్రీ వి. వి. గిరి సూచించారు

మొదటి సంవత్సరంలో భూమిని సేద్యయోగ్యం చేయడం గృహవసతి, రోడు వేయడం, వైద్య సౌకర్యాల కల్పనవంటి పనులను పూర్తి చేస్తారు. వీనికి అయే ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరించవలసి ఉంటుంది

మొదటి వంటకుగాను ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారకాలు, ఎడ్లు కొనుగోలుకు కావలసిన రుణాన్ని రైతులకు 10 నుండి 20 సంవత్సరాలలో వీర్చగలుగులభ్యాయిదాలలో ఇస్తారు. మొదటి ఐదు సంవత్సరాలలో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, పండుతూరగాయల తోటలను ప్రభుత్వ సహాయంతో ఏర్పాటు చేస్తారు అభివృద్ధి పరుస్తారు.

ఈ పథకం రెండవదశలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేస్తారు. ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రవేశపెడుతారు మూడవదశలో ఉద్యోగ అవకాశాలను అభివృద్ధి పరుస్తారు. క్రమ పరిశ్రమలను అభివృద్ధి పరుస్తారు.



మహారాష్ట్ర మండల్ తదితర సాంస్కృతిక, విద్యాసంస్థలవారు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటెను సన్మానించినప్పటి దృశ్యం. చిత్రంలో "తరుణ్ భారత్" సంపాదకుడు శ్రీ జి. టి. ముధోల్కర్, శ్రీ వాసుదేవనాయక్ తదితరులు ఉన్నారు

నగరంలో సినిమాలు

అజంతా	దాస్తాన్
క్యామ్,	
సుధ	
రామకృష్ణ 35 ఎం.ఎం.	
దిల్దార్	...ఏర్‌పోర్
నవరంగ్	...బాంబే టు గోవా
లత	
మినర్వా	దోస్తాన్
సంగీత్	
అశోక్	ఉపహార్
మనోహర్	
కల్పన	
ఆషా	
స్కైలైన్	బలిదాన్
లిటిల్	
స్వామి	...ఓ జానకి
సాగర్	
అమర్	రాజమహల్
విజయశాంతి	
సంగం	
కమల్	సోమరిపోతు
జనత	
సెలెక్	
సుదర్శన్	బీదలపాట్లు
అంజలి	
అలంకార్	కిలేడీ జానకి
ప్రభాత్	...పెళ్ళికానుక
వెంకటేశ్	...అమ్మమాట
ప్యారడైజ్	సంపూర్ణ రామాయణం
రామకృష్ణ 70 ఎం.ఎం	...నజరాన
నటరాజ్	...ఈగల్ ఓవర్ లండన్
దేవోలి	...డాక్టర్ చిరర్స్ హౌస్ ఆఫ్ హారర్స్
లైట్‌హౌస్	...రాబరీ
ప్లాజా	... విత్ నెస్‌కిల్
విజయశాంతి	...దుష్మన్
దీపక్	...పిలావిడుగా
కృష్ణ	...జానీ మేరానామ్
రహస్	...బాంబేటు గోవా
బాలాజి	...మహమ్మద్ బిన్ తుగ్లక్
శాంతి	...మా యింటి కోడలు
సూర్యమహల్	...ప్రేమనగర్

విశాఖపట్టణంలో సినిమాలు

అలంకార్	...కలికాలం జానకి
విజయ	...కసోవరిపోతు
నవరంగ్	...ప్రతి కుటుంబం
వరలక్ష్మి	...భార్యాభర్తలు
వూర్	...రాజమహల్
ఎబాత్	...అమ్మ మాట
రామకృష్ణ	...నెట్ ఐస్ కిలకిలా
సరస్వతి	...మా యింటి కోడలు
లక్ష్మి	... పరాధ
జగదాంబ	...బాంబేటు గోవా
మినర్వ	...జరూరత్
లిలామహల్	... గుడి
రాజేశ్వరి	...సంపూర్ణ రామాయణం
మహాలక్ష్మి	...కివ్వాదాస్
కృష్ణ	... అనార్కలి

నగరంలో నేడు

సాయంత్రం 6 గంటలకు సులనపజార్ శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో ఉస్మానియా వైస్‌చాన్సలర్ శ్రీ సూదిన నరోత్తమరెడ్డి అధ్యక్షతన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటేకి సన్మానం

* * *

సాయంత్రం 6-30 గంటలకు అమిసానీ పురా హరినగర్‌లో దక్షిణ భారత సేవా సమాజం ఆధ్వర్యాన మంత్రులు శ్రీ టి అంజయ్య, శ్రీ మానిక్‌రావు జానసన్నయ్యలు శ్రీ పి. నరసింహారావు కుమార్ కమలకు సన్మానం జరిపి పోచయ్య అధ్యక్షతన పేరు.

పదేపదే పరిస్తున్న లాటరీ అదృష్టం

కోజికోడ్, ఏప్రిల్ 17 (యు.ఎన్ ఐ.)

అదృష్టం జనాన్ని ఆరుదుగా వరించవచ్చు కాని మద్రాసులో లాటరీటిక్కట్టు అమ్ముకునే కాలినవ్యక్తిని మాత్రం పదే పదే వరిస్తున్నది

నిన్న ఐహుమతులు పకటించిన కేరళ లాటరీలో ఆయన అమ్మిన టిక్కట్టుకు ఒక సదము ఐహుమతి లభించినది. గత నెలలోనే ఆయన హర్యానా లాటరీలో రెండవ ఐహుమతి 25 వేల రూపాయలు, ఒక అంబాసిడర్ కారును నెగ్గి ఆక్కడికి వెళ్ళి ఐహుమతులను తెచ్చుకున్నారు. అటు వెడుతూ దారిలో కేరళ లాటరీ టిక్కట్టు అమ్మినారు దానికి ఇప్పుడు ఐహుమతి వచ్చినది. డిసెంబర్ నెలలో ఆయన అమ్మిన మరో లాటరీ టిక్కట్టుకు లక్ష రూపాయల ఐహుమతి లభించినది

భారత వాణిజ్య నౌకల కార్యకలాపాల విస్తరణం దేశానికి గర్వకారణం

కొత్తశిక్షణనౌక "రాజేంద్ర"కు ప్రారంభోత్సవం

జరుపుతూ ఉపరాష్ట్రపతి పాఠక్ అభిభాషణ

బొంబాయి, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ., పి.టి.ఐ.)

వాణిజ్య ఓడల సిబ్బంది శిక్షణకై గత 45 సంవత్సరాలుగా ఉపయోగంలో ఉన్న ఓడ "డఫెరిన్"కు బదులుగా శిక్షణ నావగా ఉపయోగించేందుకై "రాజేంద్ర"అనే కొత్త ఓడకు ఉపరాష్ట్రపతి శ్రీ జి ఎస్ పాఠక్ ప్రారంభోత్సవం చేశారు.

శిక్షణ ప్రయోజనం సాలీనా కొంత మందికి శిక్షణనీయటమే కాక క్రమ శిక్షణగల నావికులుగా, సమర్థవంతులుగా తీర్చి దిద్దటంకూడానని ఆయన అన్నారు

విశాఖపట్నంలోని హిందుస్తాన్ షిప్ యార్డ్‌లో 2 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించిన "రాజేంద్ర" ఓడ మొత్తం 114 మీటర్ల పొడవుగా ఉంటుంది ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ "రాజేంద్ర"ఓడను ఇటీవలనే హిందుస్తాన్ షిప్‌యార్డ్ నుండి స్వీకరించారు.

ఉప రాష్ట్రపతి శ్రీ జి ఎస్ పాఠక్ నేడు "రాజేంద్ర" ప్రారంభోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ వివరిస్తున్న భారతదేశపు వాణిజ్య నౌకాదళం ప్రముఖ ఓడమార్గాలన్నింటిలోనూ పనిచేస్తున్నదనీ, బిటిస్, ఇవ్యా, అమెరికాలవంటి అనేక దేశాలతో ఓడలద్వారా వాణిజ్యాన్ని అభివృద్ధిచేయడంచిందనీ అన్నారు.

కేంద్ర షిప్పింగ్ మంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇకమీదట భారతదేశంలో నౌకానిర్వహణాధికారులుగా వృత్తిస్వీకరించే వారందరూ దేశంలో లభించిన వస్తువులతో దేశీయ సాంకేతికజ్ఞులు నిర్మించిన నౌకలో శిక్షణ పొందుతారనీ ఇది మనదేశపు నౌకాజాబితాభివృద్ధికి ఎంతో దోహదం చేయగలుగుతుందనీ అన్నారు.

వాణిజ్య నౌకాదళం శిక్షణకై కొత్తగా నిర్మించిన ఈ "రాజేంద్ర" ఓడలో ఇది వరలో "డఫెరిన్" ఓడలోవలె సాలీనా 80 మందికి మాత్రమేకాక ఇకనుండి సాలీనా [illegible] 120 మందికి శిక్షణనీయగలుగుతుందనీ. ఈ శిక్షణ కార్యక్రమం వచ్చే సెప్టెంబర్ నుండి ప్రారంభమౌతుందనీ అన్నారు

డఫెరిన్ నౌకలో పొందుగుమిత్రదేశాల అభ్యర్థులకుకూడా కొంతమందికి శిక్షణనివ్వాలుండేవనీ. ఇప్పుడు ఆ అవకాశాలను మరింత హెచ్చించటం జరుగుతుందనీ ఆయన అన్నారు

పాతబడి పోయిన "డఫెరిన్" నౌకను జాతీయ నౌకా మ్యూజియంగా మార్చటం జరుతుందని ఆయన తెలియజేశారు

"తమిళనాడులో ఇపుడే ఉభయ కాంగ్రెస్‌ల విలీనం ప్రసక్తి లేదు"

మోహన కుమార మంగళం ప్రకటన

కోయంబత్తూరు ఏప్రిల్ 17 (పి.టి.ఐ)

తమిళనాడులో ఉభయ కాంగ్రెస్ పార్టీల విలీనం ఇప్పటికిప్పుడే సాధ్యం కాదని కేంద్ర మంత్రి శ్రీ మోహన కుమార మంగళం అన్నారు.

శ్రీ కామరాజ్ తదితర ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభ్యుదయ విధానాలను, శ్రీమతిఇందిర నాయకత్వాన్ని ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు.

వారిలో సిద్ధాంతికంగా మార్పురాని పక్షంలో ఉభయ పార్టీల విలీనం సాధ్యం కాదని ఆయన చెప్పారు

డి. ఎం. కె "తప్పుడు విధానాలకు" వ్యతిరేకంగా పోరాడే విషయంలో శ్రీ కామరాజ్ తదితరులు అధికార కాంగ్రెస్‌తో కలవ వచ్చునని అయితే ఉభయ పార్టీల విలీనం సమస్య లేదని ఆయన పేర్కొన్నారు

ఈజిప్షియన్లపట్ల లిబియాలో వ్యతిరేకత

కైరో ఏప్రిల్ 17 (ఎపి)

లిబియాలో పనిచేస్తున్న ఈజిప్షియన్ పట్ల లిబియన్లలో అసంతృప్తి పోగుపడుతూ వస్తోందనీ ఇటీవలి కాలంలో ఈ అసంతృప్తి తీవ్రమవుతున్నదనీ అల్ అహ్రామ్ పత్రిక పేర్కొన్నది.

"ఈజిప్షియన్, పాలనవాదం" "విస్తరణవాదం"అనే మాటలతో లిబియన్లు ఈజిప్షియన్లను విమర్శిస్తున్నట్లు అల్ అహ్రామ్ పేర్కొన్నది

"తమ సంప్రదాయానికి వ్యతిరేకంగా లిబియా ప్రభుత్వం ఏర్పరచుకొన్న ఈజిప్టు అందుకు కారణమని లిబియన్లు విమర్శిస్తున్నట్లు అల్ అహ్రామ్ పత్రికవిలేకరి తెలిపారు

ఇజ్రాయిలుకు వ్యతిరేకంగా పోరాడేందుకు మిత్రదేశం ఈజిప్టుకు సహాయపడేందుకు లిబియా ప్రభుత్వం "ఇహాద్‌వన్ను" విరివిగా లిబియను దానిని లిబియాలోనున్న ఈజిప్షియన్ కోసం వినియోగించినప్పుడు అని వ్యాఖ్యానించారు.

ఈజిప్షు సైనిక నిపుణులు, టీచర్లు డాక్టర్లు, ఇంజనీర్లు శిక్షణపొందిన కార్మికులు మొత్తం 60వేల మంది లిబియాలో ఉన్నారని అల్ అహ్రామ్ తెలియజేసింది.

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

17-4-72

తెల్లజొన్నలు	94-00	100-00
చలి	76-00	84-00
పచ్చ "	82-00	83-00
పసుపు	215-00	250-00
కందులు	100-00	115-00
ఎర్రకందులుచిన్నవి	100-00	105-00
పెసలు	160-00	180-00
మినుములు	170-00	180-00
శనగలు	98-00	108-00
ఉలవలు	68-00	70-00
శెనగ	98-00	150-00
నువ్వులు	70-00	75-00
తిలలు	80-00	82-00
మక్కజొన్నలు	75-00	78-00
మిర్చి	260-00	320-00
చింతపండు	150-00	160-00
ఎలిగడ	65-00	75-00
ఉలిగడ	18-00	28-50
గోధుమలు	65-00	110-00
కుసుమలు	85-00	94-00
నువ్వులు	265-00	280-00
ఇలాతి పలుకులు పెద్దవి	195-00	198-00
అముదాలు	115-00	116-00
పెద్ద తిందివప్పు	165-00	172-00
చిన్న తిందివప్పు	158-00	160-00
మినప పప్పు	250-00	275-00
పెసర పప్పు	210-00	225-00
శనగ పప్పు	130-00	132-00
పరిశనగ పప్పు	210-00	220-00
ధనియాలు	150-00	175-00
ఇలాతికాయ	90-00	110-00
కొత్తి పాంబలు	130-00	140-00
పాత పాంబలు	185-00	175-00

వాగ్దానాలు నెరవేర్చడానికి మూడేళ్లగడువు ఇవ్వాలి

ఉరవకొండసభలో మంత్రి రాజారామ్ సూచన

అనంతపురం, ఏప్రిల్ 17

చేనేతకారుల మంత్రి శ్రీజి రాజారామ్ తమ నెల 19వ తేదీన ఉరవకొండలో పంచాయతీ బోర్డు ఆఫీసులో సన్మానం చేసినారు

సత్యనారాయణ వీవర్స్ కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్సు సొసైటి అధ్యక్షులు శ్రీ బెంగళ నంజప్ప సన్మానపత్రం సమర్పించినారు కోఆపరేటివ్ బ్యాంకు వారు, కొత్తపేట వీవర్సు కోఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్సు సొసైటివారుకూడా సన్మానపత్రాలు సమర్పించినారు

బస్సుస్టాండు మైదానములో ఒహేరంగ సభ జరిగింది సభకు మాజీ పంచాయతీ అధ్యక్షులు శ్రీ యం సి నరసింహులు అధ్యక్షత వహించారు.

పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ బిట్టా వెంకటస్వామి స్వాగతం చెప్పినారు

పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ డి కేశన్న వినతిపత్రం సమర్పించినారు పంచాయతీ నిర్వహించుతున్న ఆయుర్వేద ఆస్పత్రికి బదులు వేలు గాంటు ఇవ్వమన్నారు మంచినీటి పథకాన్ని పూర్తిచేయ మన్నారు ఉరవకొండలో 4000 చేనేత మగ్గాలున్నవని, కాని అనేకమంది పనులు లేక వలస పోతున్నారని, పనులు కల్పించాలని అన్నారు ప్రతిధర తగ్గినప్పటికిని నూలుధర రంగులధరలు పెరిగిపోతున్నవని, నూలు మిల్లులు జాతీయంచేసినరయిన రేటుకు నూలును చేనేత కార్మికులకు నేరుగా అందజేయాలన్నారు ఉరవకొండ అంతవరకు అనంతపురం జిల్లాలో ఒక సబ్ తాలూకాగానే ఉంటున్నదని. వెంటనే తాలూకాగా రూపొందించాలని అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు వుండడములేదని శ్రీ కింగ్ శివస్వామి మూడు యకరాలు ఉచితముగా యిచ్చిన స్థలములో ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించి అభివృద్ధి పరచాలన్నారు

చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీఅబులు పాషాబీ వినతిపత్రం సమర్పిస్తూ చేనేత కార్మికుల సమస్యల వినిపించినారు

మని శ్రీ జావర్ మోదీసిసాహెబ్ ఉరదూ పద్యాలతో సన్మానపత్రం చదివి ఆనందపరిచినారు

తర్వాత జానసన్నయ్యలు శ్రీ బుక్కిట్ట జనప్ప మాటాడుతూ చేనేత నరుకు నిల్వ వుండిపోయినదని కార్మికులు పలసపోతున్నారని కరువుపనులు కొనసాగించాలని మిల్లుపోటీ పనిచేయాలని. చీరలు ధోవతులు మిల్లు ఉత్పత్తి చేయకుండా నిషేధించవలయాలని, నూలురేటు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉండా చేయాలని నిలి పదుపాయం కలుగజేయాలని, తిండిగింజల ధరలు తగ్గించాలని ఉపకొందలో నూలుమిల్లును స్థాపించాలని. ప్రతి తాలూకాకు ఒక పెద్ద పరిశ్రమను స్థాపించి 4000 మందికి ఉద్యోగము కల్పించాలనిరోధారు కనులు బలవంతంగా పనూలుచేయడంమాని పించాలన్నారు అప్పులపనూలు నిలిపివేయాలన్నారు

తర్వాత శ్రీ జి. సి. పంతన్న మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలలో మాస్టర్ వీవర్లను లేకుండా చేయాలన్నారు వారే ప్రభుత్వం యిచ్చే సహాయాన్ని కాజేస్తున్నారన్నారు.

చేనేత గుడలనే ప్రభుత్వ ఆఫీసులకు కొనేటట్లు చేయాలన్నారు.

మంత్రివెంటవచ్చిన బారాల శ్రీ పాన కాలు మాట్లాడుతూ చేనేత పారిశ్రామికుల కష్టాలను వినివిచారు

మంత్రి శ్రీ రాజారాం మాట్లాడుతూ కష్టాలు ఒక్క ఉరవకొండ ప్రజలకే లేవన్నారు దేశములో యెక్కడ చూచినా కష్టాలే ఉన్నాయన్నారు కారణాలు అనేకం అనేక రాష్ట్రాలలో తిరుగుబాట్లు జరుగుతున్నాయి రక్తపాత విప్లవానికి అయితపడుతున్నారు.

ఈ సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీ గాంధీదే శబాదిని గమనించడం జరిగిందని శాంతియుతంగానే సమస్యలను పరిష్కరించడానికి పూనుకొంటున్నారని అన్నారు కష్టపడేవర్గాలన్నిటికి సమాన అవకాశాలు కల్పించడానికి పథకాలు చేపట్టనారని అన్నారు,

20 సంవత్సరాల కిందట సంఘములో వున్న ఆలోచనవిధానంవేరని, ఇప్పటి ఆలోచనా విధానంవేరని అన్నారు పూర్వం ఈ దరిద్రానికి కారణం. కర్మా అనో ప్రమ్మాతాత అని చెప్పేవే వివేబాదుం డేవారంకాని, ఈ నాడు ఆలోచనా విధానం వేరైనదని. వాస్తవంగా ధనికులు నంపదలతో తులతూగుతూంటే పేదలు తిరుగుబాటుచేసే నీతికి పద్చారన్నారు

భూసంస్కరణలను ప్రవేశపెడుతున్నారని కుటుంబానికి 18 ఎకరాల వంతున పరిమితిని నిర్ణయించుతూ పట్టణాలలో సంపదను నాలుగేసు లక్షలకు పరిమితిని నిర్ణయించబోతున్నారని అన్నారు

ఆంధ్రప్రదేశ్ పరిత్యమ చేనేత కార్మికులకు రెండు పథకాలను తయారు చేసిందన్నారు. గూవల్సున్నూరన్నస్కీము క్రింద చేనేత కుటుంబములోని చేనేత కార్మికుడు చనిపోతే వెంటనే ఐదువేల రూపాయలు అందుకుటుంబానికి ముట్టజెప్పడం జరుగుతుందన్నారు.

"గ్రాట్యూటిస్కీము" క్రింద 3వేలు మొదలు 5వేలవరకు డబ్బుచెల్లించడం జరుగుతుందని చెప్పారు

నూలును మిలులనుంచికొని దెరెకుగా చేనేత కార్మికులకు అందజేసే యేర్పాట్లు చేస్తామన్నారు.

సహకార సంఘాలలో కుళను దూరము చేయమని కోరినారు లంచగొండులను బహిష్కరించవలని చెప్పారు

మంచినీటి పథకాన్ని ఇంజనీయర్లపూర్వ చేసేటట్లు పంచాయతీరాజ్ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు

ఇందిరాగాంధీ నాయకత్వానికి మూడు సంవత్సరాలైన వ్యవధినిచ్చి పరిశీలించవలని విన్నవించినారు

శ్రీ చందా వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేసినారు.

పారిశ్రామిక వివాదాలకు కొత్త పరిష్కార వ్యవస్థ

సమ్మెలు, లాకౌట్లు అవసరంలేని పరిస్థితి కల్పించాలని రామానుజం సూచన

(ఆంధ్రభూమి పత్రినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 17

సమ్మెలు, లాకౌట్లు మానివేతను అమలు పరచాలనుకోవడంకన్న పారిశ్రామిక సంబంధాలకు ఒక నూతన వ్యవస్థను ఏర్పాటుచేయడంద్వారా సమ్మెలు లాకౌట అవసరపడేలేకండా చేయడం సరియైన విధానమని ఐ ఎన్. టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ జి రామానుజం నిన్న పత్రికా విలేకరులతో అన్నారు

సమ్మెలు, లాకౌట్లు మానివేతను అమలు పరచినంత మాత్రాన వివాదాలు మానవు కదా? మరి వాటి పరిష్కారానికి మార్గమేమి? సమ్మె అనేది యజమానులపై ఒత్తిడి తేవడానికి కార్మికుడు అవలంబించే సాధనం. ఈ సమ్మెలు "తెలిసేసోమతు" అనేదాన్ని సృష్టిస్తున్నాయి యాజమాన్యం దేనికీ సోమతు లేదంటారు. కాని ఒత్తిడి ఆ సోమతును సృష్టిస్తుంది ప్రతి యాజమాన్యవర్గం కరిగే దశ ఒకటి ఉంటుంది కావలసిందల్లా ఆ మెరుపు వేడి పుట్టించడం.

ఇతర రంగాల మాదిరిగానే కార్మిక రంగంలోకూడా సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని శ్రీ రామానుజం చమత్కరించారు దాని ఫలమే పైరాప్ అన్నారు ఆదే చివరిదా చెప్పలేము కాని సమ్మెలు కూడా "తెలిసేసోమతు"ను సృష్టించడంలో విఫలమైన బాట పైరాప్‌లు ఆ సోమతును సృష్టిస్తున్నాయన్నారు

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం విరుద్ధ యోగంగా నిష్ప్రయోజనకరంగా మారిపోయినదని ఆయన అన్నారు. వివాదం ఏర్పడి అది పరిష్కారం ముందుకు వెళ్ళడానికే ఎన్నో నెలల కాలయాపన జరుగుతున్నదని. తీరా తీర్పు వచ్చాక దాని అమలు మళ్ళీ పేచీకి ఆస్కారం ఇస్తున్నదని ఈ విధంగా అంతులేని పేచీలను కార్మికులు ఎలా భరించగలరని ఆయన అన్నారు

ఈ సందర్భంలో ఆయన జాతీయ కార్మిక కమిషన్ నిపార్సుచేసిన పారిశ్రామిక సంబంధాల కమిషన్ ఏర్పాటు ఆవశ్యకతను పేర్కొన్నారు ఈ కమిషన్‌ను ఏర్పరచి సత్వరం వివాద పరిష్కారం అమలుజరగడానికి పనిచేస్తుంది గనుక కార్మికులకు కాలం అవసరం తప్పదాయని ఆయన అన్నారు ఈ కమిషన్ తీర్పుపై సుప్రీంకోర్టుకు అపీలు లేకుండా చేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన అన్నారు

వ్యక్తిగత వివాదాల పరిష్కారానికి ప్రత్యేక సంస్థలేవలు. అవి వివలమైనప్పుడు నేరుగా ఛీఫ్‌కార్మిక న్యాయాధికారి వద్దకు వెళ్ళడానికి వీలుగా ఉండాలన్నారు. పరిష్కార తీర్పుచెప్పడానికి వ్యవధి నిర్ణయమైఉండాలి దానిపై అపీలుఉండరాదు

ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్

జాతీయస్థాయిలో కార్మిక సంఘాల మధ్య సంవత్సరం పోటీనివారించి, ఉమ్మడి సమస్యలపై ఏకాభిప్రాయసాధనకు వీలుగా జాతీయ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న పరిపాదనను ఏ.ఐ.టి.యు.సి. హెచ్ ఎం.ఎస్ కూడా అంగీకరించాయని అయితే సభ్యత్వం దామాషా పద్ధతిన ఉండాలన్న విషయం లోనే వారికి అభ్యంతరం ఉన్నదని ఆయన తెలిపారు అయితే కౌన్సిల్‌లో వోటింగ్ పద్ధతిన కాక ఏకాభిప్రాయసాధనద్వారా నిర్ణయాలు తీసుకుంటూ గమనించాలనే అదే పెద్దసమస్యకాదని ఆయన అన్నారు.

ఐ ఎన్.టి.యు సి రజతోత్సవాలు

ఐ యన్. టి యు సి రజతోత్సవాలు మే రెండవ తేదీ నాడు న్యూఢిల్లీలో జరుగుతాయని, ప్రధానమంత్రిఇందిరా పాల్గొంటారని శ్రీ రామానుజం వెల్లడించారు. విదేశాల నుండి సోదర కార్మిక ప్రతినిధి వర్గాలు ఆ ఉత్సవాలకు వస్తాయని తెలిపారు.

సంచారతెగల సమస్య పరిష్కారానికి కేంద్రం సహాయం

లోక్‌సభలో మంత్రి గుజాల్‌హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (యుఎన్ఐ)

సంచార తెగల సమస్య పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వాలకు సహాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నదని కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజాల్ నేడు లోక్ సభలో హామీ ఇచ్చారు.

కుటుంబాలతోనూ బండలో ఒక చోట నుండి మరొకచోటికి తరలివెళుతూ, ఉనువ పనిముట్లు తయారుచేస్తూ జీవనం సాగించే 'గడియాలో హార్స్' సమస్యపైకి ప్రశ్నకు సమాధానం చెపుతూ ఆయన పై విధంగా అన్నారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రాజస్థాన్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుజరుపుతున్నదని రాజస్థాన్‌లో సంచార తెగల సంక్షేమంకోసం కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ నాలవ ప్రణాళికలో 4 లక్షల 75 వేలు కేటాయించినదని ఆయన శ్రీ ఎం. ఎస్ శాక్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

గోధుమ సేకరణధర యథారీతి కొనసాగింపు: కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

గోధుమ సేకరణధరను గత సంవత్సరం స్థాయిలోనే క్వింటాల్ 76 రూపాయలుగా కొనడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినది

కేంద్ర మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల కమిటి నేడు ఈ అంశాన్ని చర్చించినది ఇటీవలజరగిన ముఖ్యమంత్రులసమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలను ఈ నిర్ణయాన్ని తీసుకున్నది

రాష్ట్రాల ముఖ్యమంత్రులేకాక అన్ని పార్టీలపార్లమెంటుసభ్యులూకూడా గోధుమల సేకరణ ధరను తగ్గించాలనే వ్యవసాయదారుల సమిష్టి నూచనను వ్యతిరేకించారు.

మంత్రివర్గం రాజకీయ వ్యవహారాల కమిటి నేడు ప్రధాని అధ్యక్షతన సమావేశమైనప్పుడు తక్కిన అంశాలనుకూడా పరిశీలించినది

పరి, పత్తి సేద్యంలో కొత్త లక్ష్యాల సాధన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పిటిఐ)

మనదేశంలో పరి, పత్తి సేద్యంలో లక్ష్యాలను సాధించారని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ తెలుపుతున్నది

వ్యవసాయ పరిశోధనలలో సాధించిన అభివృద్ధి, కొత్తలక్ష్యాలను గురించి సిద్ధం చేసిన నివేదికలో తయ్యారుత్పత్తిలో కొత్త రికార్డును ఏర్పరచామని ప్రధానమైన ఇతర పంటల విషయంలోను పాడిపరిశ్రమ విషయంలోను గమనార్హమైన అభివృద్ధి సాధించామని పేర్కొన్నారు.

కరీఫ్‌పంట కాలంలో వరినవుడించే అన్ని రాష్ట్రాలలోను కొత్తరకం వరివంగడాలను ప్రయోగపూర్వకంగా వేసి చూస్తారు

ప్రతి పంటలో కూడా గమనార్హమైన అభివృద్ధిని సాధించారు ఎక్కువ దిగుబడిని ఇచ్చే పొడుగు పంటరకాలను పలు చోట్ల సేద్యంలోకి తెచ్చారు ప్రభుత్వం ప్రతి పంటను పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నది 1972-74లో దాదాపు 7లక్షల హెక్టార్లలో ప్రతి సేద్యంలోకి తెస్తారు. ఈ సంవత్సరం అదనంగా 5 లక్షల టన్నుల ప్రతి ఉత్పత్తి జరగవలసి అంచనా

పరిమాణ వ్యవసాయ పరిశోధనలు ప్రధానంగా ఈ దిగువ లక్ష్యాలతో కూడుకొని ఉంటాయి.

1 మంచరకం విత్తనాల వాడకం ద్వారా ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గకుండా చేయడం ఉత్పత్తిని పెంచడం.

2 నూనెగింజలు పప్పుధాన్యాలు, వస్త్ర ఇతర వాణిజ్య పంటల ఉత్పత్తిని పెంచడం.

3. కొద్దిపాటి భూకమతాలలో కూడా వ్యవస

కోల్పోయిన బలాన్ని తిరిగి పొందండి

ఏవిధముగానైనను పేరు మీ బలమును కోల్పోయినటయితే నిరాశ చెందకండి



భారతదేశములో పేరు పొంది స్త్రీ, పురుషుల లోగములలో 20 సంవత్సరముల అనుభవమున్న డాక్టర్ యం హెచ్. బోఖర్ గారితో సంప్రదించండి పోయిన బలమును గ్యారంటీగా తిరిగి పొందుదురు. వేళలు: ఉ॥ 9 గం॥ నుండి 1 గం॥ సా॥ 4 గం॥ నుండి 8 గం॥

బోఖర్ డిస్పెన్సరీ

మొదటి అంతస్తు, దీవన్ మహల్

బాలాయిగూడ, హైదరాబాద్

(Khan & Sons)

తంతి తపాలాశాఖ

దిగువ తెల్పిన పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి అండ్ టి) ఇందు వెం 3-4-847, బర్కత్‌పుర, హైదరాబాద్-27, (ఆంధ్ర) బారు 24-4-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు సీలు బిడ్స్ రేటు షెడ్యూలు కోరుచున్నారు:-

1. కడపలో సాఫ్ క్వార్టర్లు నిర్మించుట (టైప్ II క్వార్టర్స్ 16) అంచనా విలువ రు. 1,64 041/-
2. కడపలో సాఫ్ క్వార్టర్లు నిర్మించుట ఫేజ్ I (టైప్ II -8) అంచనా విలువ రు 81,827/-
3. కడపలో స్టాఫ్ క్వార్టర్లు నిర్మించుట (టైప్ I-8) అంచనా విలువ రు. 62 873/-.
4. కడపలో సాఫ్ క్వార్టర్లు నిర్మించుట (టైప్ III-4) అంచనా విలువ రు 49,755/-

టెండరుఫారం విలువ 1వ బిడ్డుకు రు 10/- ఇతర పనులకు ఒక్కొక్కదానికి రు: 5/- టెండరు అదేరోజు మధ్యాహ్నం 3-30కు తెరువబడును టెండర్ ఫారాలు 22-4-72 వరకు యీ ఆఫీసు నుండి పొందవచ్చును ఇతర వివరాలు 12-4-72 లేదా 19-4-72 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి

DAVP-710(46)/72

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు

10-2-2 ఏ సి గార్డ్స్ హైదరాబాద్-4

నెం: ఇ 25 (32) 72 కంట్రాక్టు

తేదీ 7-4-72

కృష్ణా కెనాల్ (గుంటూరు జిల్లా)లోని పరిసర ప్రాంతంలోని పుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టోరేజ్ గోడౌను లో 4-8-72 నుండి రెండు సంవత్సరాల కాలం ఆహారధాన్యాల లోడింగ్, అన్‌లోడింగ్‌తో సహా రవాణాచేయుటకు కంట్రాక్టర నియమించుటకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున హైదరాబాద్ సీనియర్ రీజనల్ మేనేజర్ సీలువేసిన టెండరు కోరుచున్నారు

టెండర్లు (మూర్పుకూడదు) నిర్ణీత ఫారంలో రు 15/- (వదిహేను రూపాయలు వాపసుయివ్వరు) చెల్లించి పొందు పూర్తిచేసి 8-5-72 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలలోపు సీనియర్ రీజనల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారికి అందజేయవలెను టెండర్లు 8-5-72 తేదీ సాయంత్రం 4-00 గంటలకు రీజనల్ ఆఫీసులో తెరువబడును టెండర్ డిపాజిట్ రు: 2 000/- (రెండు వేల రూపాయలు) ధరావతు సీనియర్ రీజనల్ మేనేజర్ ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి పేర, షెడ్యూల్డ్ బ్యాంకు నుండి పొందిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో వరువవలెను. ధరావతులేని టెండరు మరియు నిబంధనలుగల టెండరు రద్దు చేయబడును గెలుపొందిన టెండరుదారు సెక్యూరిటీగా రు: 6 000/- (ఆరు వేల రూపాయిలు) చెల్లించవలెను, టెండరుదారు పరు సెక్యూరిటీ పైకం టెండరు ఆమోదించిన తేదీనుండి వారం రోజుల లోపు 50% చెల్లించి మిగతా పైకం కంట్రాక్టుకు పెట్టిన పతి బిల్లునుండి 5% చొప్పున చెల్లించుటకు సేచ్ఛగలదు అభిలాషగల టెండరుదార్లు తమ స్వంత లాభానికిగాను లోడింగ్ అన్‌లోడింగ్ రెండు వైపులా పాయింట్ల తెలుసుకొనుటకుగాను నిబంధనలు తీసుకొని వెళ్ళి తెలుసుకో వచ్చును

టెండర్ ఫారాలు 20-4-72 నుండి 6-5-72 వరకు ఉదయం 10-00 నుండి 5-00 గంటలవరకు సీనియర్ రీజనల్ మేనేజర్ ని ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ నుండి మరియు, డి సి కి మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ నుండి పొందవచ్చును

టెండర్ ఫారాలకు దరఖాస్తులు 6-5-72 తేదీ తర్వాత అంగీకరించరు టెండరు దార్లు ఫారాలను ముందుగా తీసుకొని కంటాక్టు నియమ నిబంధనలను తెలుసుకొని పూరించవలెను

సీనియర్ రీజనల్ మేనేజర్

సోషలిస్టు పార్టీలో చీలికకు పి.ఎస్.పి నాయకులు కారణం

ధనిక్‌లాల్ మండల్ ఆరోపణ

పాట్నా, ఏప్రిల్ 17 (పి టి ఐ)

పోలిస్టుపార్టీలో చీలికలు తేవడానికి పూర్వపు సమాజోవలిస్టుపార్టీ నాయకులే కారకులని తిరిగి సంయుక్త సోషలిస్టుపార్టీ ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమైనదని పార్టీ కేంద్రప్రభుత్వమంత్రిపోర్టు కార్యదర్శి శ్రీ ధనిక్‌లాల్ మండల్ ఎం ఎల్ ఏ పిటి ఐ తో ఇక్కడ అన్నారు

ఉత్తర ప్రదేశ్ విధానసభ నుండి రాజ్యసభకు ఒకే సానానికి ఇద్దరు అభ్యర్థులు శ్రీ రాజ్‌నారాయణ్ శ్రీమతి శకుంతలా శ్రీ జనవపోటి చేయడం ఈ పరిస్థితికి కారణమని ఆయన అన్నారు.

పార్టి చైర్మన్ శ్రీ కర్పూరీ ఠాకూర్ కూడా కేంద్ర పార్లమెంటరీబోర్డు చైర్మన్ శ్రీ ఎస్ జి. గోరేకు వ్రాసిన లేఖలో ఈ విషయాన్ని గురించి ఎస్తావించినటు తెలుస్తున్నది ఓడిపోయే సీటుమీద మర్షణపడి చివరకు పార్టీ చిలిపోయే పరిస్థితి తల్చారని ఆయన అన్నారు.

శ్రీ మండల్ ఢిల్లీలో జరుగుతున్న జాతీయ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో పాల్గొనడంలేదు పూర్వపు (పజా సోషలిస్టులకు సోషలిజం సిద్ధాంతాలపట్ల కాంగ్రెసు నాయకత్వమే దగ్గంగా ఉందని ఆయన అన్నారు

సంయుక్త సోషలిస్టుపార్టి తిరిగి ఏర్పడడానికి తోడ్పడుతున్నందుకు ఆయన పి ఎస్ పి. నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు

జాతీయ అడ్‌హాక్ కమిటి సమావేశం ఎక్కడ ఏర్పాటుచేస్తున్నదికూడా తనకు తెలియదని, తన అమోదంలేకుండానే సమావేశమవుతున్నా తన రాజీనామాను అందులో ఆమోదానికి పెట్టవలసిందని శ్రీ కర్పూరీ ఠాకూర్ శ్రీ మధుదండవతేను కోరినట్టు తెలిసింది

వృత్తి మానదలచిన పడుపుగత్తెలు

హైదరాబాద్, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

హైదరాబాద్ నగరంలో పడుపుగత్తెలు ఎక్కువ మంది తమ వృత్తిని మానివేయాలనే కోరుకుంటున్నట్లు ఒక సర్వేలో వెల్లడైనది

అయితే పాటగత్తెలు, నాట్యగత్తెలలో అధిక సంఖ్యాకులకు మాత్రం తమ వృత్తి మీద అయిష్టత కనపడటం లేదు

రాష్ట్ర మోరల్ సోషియల్ హెల్త్ కమిషన్ ఈ సర్వేను నిర్వహించినది. వారు నగరంలోని 70 మంది పడుపుగత్తెలను, 30 మంది నాట్యగత్తెలను ఇంటర్‌వ్యూ చేశారు

పడుపుగత్తెలలో అధిక సంఖ్యాకులకు వివాహాలు అయినవి తాని పాటగత్తెలలో అధిక సంఖ్యాకులు అవివాహితలు దీనికి కారణం సమాజపరాయం వీరికి వంశపారంపర్యమన్నున్న వృత్తి వీరిలో 76 శాతంమంది యిక్కడ పుటినవారు.

పడుపు గత్తెల సంగతివేరు వారిలో పలువురికి చిన్నప్పుడే పెళ్ళిళ్ళు అయిపోయినవి నగానికినగం మందికి 14 ఏళ్ళకు ముందే పెళ్ళిళ్ళు అయినవి. మరో 11 శాతం మందికి 10 సంవత్సరాలు రాక ముందే పెళ్ళిళ్ళు అయినవి వీరిలో 31 శాతం మంది భరణం కోల్పోయినవారు కాగా. 46 శాతంమంది భరణం వదలేసిన వారు ఉన్నారు వీరిలో అధిక సంఖ్యాకులు పరిసర ప్రాంతాలనుండి నగరానికి తరలి వచ్చినవారు

పడుపు వృత్తికి కారణాలు ఎన్నో కనబడుతున్నాయి ముఖ్య కారణాలు మాత్రం "దారిద్ర్యం" "చెడు సహవాసం".

పడుపువృత్తిలో ఉన్న వారిలో 67 శాతం మంది 15 నుండి 24 ఏళ్ళమధ్య వృత్తిలోకి ప్రవేశ పెట్టబడినవారు 14 సంవత్సరాలు కూడా నిండనివారి సంఖ్యస్వల్పం

ఆదాయం

పాటగత్తెలు నాట్యగత్తెలు నగటున పడుపుగత్తెలకన్న సాలుగురెట్లు సంపాదిస్తారు వారిలో 36 శాతం మంది నెలకు 300 నుండి 400 రూపాయలవరకు ఆర్జిస్తున్నారు పడుపుగత్తెలలో 60శాతం మంది నెలకు మూడు రూపాయలు కూడా సంపాదించలేక పోతున్నారు

ఈ పడుపుగత్తెలు తమ ఆరోగ్యాన్ని గురించి శ్రద్ధవహించరు వైద్యపరీక్ష అవేది పాధారణంగా జరగదు అనివార్యమైనప్పుడేవారు డాక్టర్ దగ్గరకువోతారు దీనికి ముఖ కారణం చికిత్స యేకాలపు భరించలేకపోవడమంటారు.

పాటగత్తెలకు సిరాలున్నప్పటికానివీరికి వృత్తిద్వారా వచ్చేదితప్ప వేరే ఆదాయ మార్గాలులేవు పోతే వారికి అప్పులు కూడా లేవు వీరిలో 64 శాతం మంది ఒంటి గది ఇళ్ళల్లో ఉంటారు

నాట్యగత్తెలు పాటగత్తెలకు రోగాలేమీ లేవు కాని పడుపుగత్తెలలో 55 శాతం మందికి సుఖరోగాలు ఉన్నాయి నాట్యగత్తెలలో పాటగత్తెలలో నూటికి 98 మందికి తమ వృత్తిపై అభిమానంఉన్నది అందుకే వారు వృత్తి మారాలనుకోవడం లేదు పడుపుగత్తెల మాత్రం 86 శాతం మంది అవకాశం దొరికితే వృత్తి మానేయాలను కుంటున్నారు కారణం ఈ వృత్తిలో భద్రత లేకపోవడం హింగుదార్లు వీరిం చుకు తినడం మొదలైనవి

'అమెరికన్ అధికారితో జనసంఘ్ సంబంధాల ఆరోపణ నిరాధారం'

లోక్‌సభలో వాజపేయి ప్రకటన

న్యూఢిలీ, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

ఇటీవలి విధానసభ ఎన్నికలకు పూర్వం మధ్యప్రదేశ్‌లోని తమ పార్టీ అభ్యర్థులతో అమెరికన్ కాన్సుల్ జనరల్ సమావేశమైనారనే ఆరోపణను జనసంఘ్ నాయకుడు వాజపేయి నేడు లోక్‌సభలో ఖండించారు

ఆరోపణ కేవలం "కుత్సితపూరితమూ, ఆధార రహితమూ" అయినవని ఆయన అన్నారు.

ఎన్నికలలో పోటీ చేయడానికి విదేశాల నుండి డబ్బుతీసికోవలసివస్తే దానిలబడులు రాజకీయాలనుండి తమపార్టీ నిష్క్రమించగలదని ఆయన ప్రకటించారు

ఆ కాన్సుల్ జనరల్ వర్యుటన కార్యక్రమాన్ని నిర్ణయించినది రాష్ట్ర పభుత్వమే నని, పతిపక్ష పార్టీపై అటువంటి ఆరోపణ చేసేముందు ముఖ్యమంత్రి ఆకార్యక్రమాన్ని ఒకసారిచూసుకుని ఉండివలసినదనిఆయన అన్నారు

ఇటువంటి వదారాలకు వెంటనే స్వస్తి చెప్పాలనికూడా శ్రీ వాజపేయి కోరారు

బహిరంగ ప్రకటన

ఇందుకుసంబంధించిన వారందరకు

శ్రీ హెచ్ ఎస్ లింగం, మేనేజర్ దక్కిన్‌వైన్ అండ్ జనరల్ స్టోర్స్ మహాత్మాగాంధీ-రోడ్ సికిందరాబాద్ వారు 17-4-72 నుండి ఉద్యోగంలో లేరుకావున వీరికి ఏ విధంగాను మాకు సాతినిధ్యం చేయుట మరియు మా తరపున రావలసిన బాకీలు వసూలుచేయుటకు అధికారం లేదు.

దక్కిన్‌వైన్ అండ్ జనరల్‌స్టోర్స్

మహాత్మాగాంధీ-రోడ్

సికిందరాబాద్

సౌత్ సెంట్రల్ రైల్వే

వైద్యశాఖ

సికిందరాబాద్ డివిజన్

టెండర్ నోటీసు

కాజీపేట దోర్నకల్ రైల్వే కాలనీలో 1-6-72 నుండి 31-3-73 వరకు 10 నెలలు కన్సర్వెన్సీ కంటాకుల నిర్వహించుటకు లాలాగూడ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసర్‌చే 4-5-72 మధ్యాహ్నం 14-00 గంటలవరకు సీలు వేసిన టెండరు కోరబడుచున్నవి

టెండర్లు 4-5-72 తేదీ మధ్యాహ్నం 18 00 గంటలవరకు దిగువతెల్పినవారు తీసుకొని: అదేరోజు మధ్యాహ్నం 15-00 గంటలవరకు తెరుస్తారు వంపేసేటు టెండర్లపైన "కాజీపేట/దోర్నకల్‌లో కన్సర్వెన్సీ కంటాక్టుకు టెండర్" అనిపేర్కొనవలెను

ధరావతు పైకం మొదలకు పూర్తి వివరాలు లాలాగూడ, సౌత్ సెంట్రల్ రైల్వే హెడ్‌క్వార్టర్స్ ఆఫీసులోని నోటీసునుండి పొందవచ్చును టెండర్ ఫారాలు డివిజనల్ మెడికల్ ఆఫీసర్ కార్యాలయంనుండి 3-5-72తేదీ సాయంత్రం 17-00 గంటల వరకు ఎనిరోజున ఫారానికి రు: 2/- చెల్లించి పొందవచ్చును టెండర్‌ఫారం ఖరీదు తిరిగి చెలించరు

డివిజనల్ మెడికల్ ఆఫీసర్

ఏ యు బి/88/72-73

ఉక్కుఉత్పత్తిలో అమెరికాపై రష్యా ఆధిక్యత

క్లీవ్‌లాండ్ [అమెరికా], ఏప్రిల్ 17 (యు పి)

ఉక్కు ఉత్పత్తిలో సోవియట్ యూనియన్ 1971లో అమెరికాను అధిగమించింది

కేవలం ఉక్కుతన ఉత్పత్తిని పెంపొందించడం మాత్రమేకాక అమెరికా ఉత్పత్తి గత ఏడాది జాగానది పోవడంకూడా రష్యా ఆధిక్యత సాధించడానికి కారణమని న్యూస్‌వీక్ పత్రిక తెలిపింది

రష్యాలో ముడిఉక్కుఉత్పత్తి 1970లో 12,77,28,000 టన్నులు ఉండగా అది 1971లో 13 34 54,000 టన్నులకు పెరిగింది ఇదే కాలంలో అమెరికా ఉత్పత్తి 13,15,14,000 టన్నులనుండి 12 02 11,000 టన్నులకు పడిపోయింది

తూర్పు యూరప్ రాజ్యాలలో ఉక్కు ఉత్పత్తి 1970లో 19 27 31 000 టన్నులు ఉండగా 1971లో అది 20 39 57 000 టన్నులకు పెరిగింది

ముడిఉక్కు ఉత్పత్తి పశ్చిమ రాజ్యాలలో ఇదే కాలంలో 46 11,46 000 టన్నులనుండి 43,49,06 000 టన్నులకు పడిపోయినదని ఈ పత్రిక తెలిపినది

పోలెండ్‌లో కూడా నిక్సన్ పర్యటన

న్యూయార్క్, ఏప్రిల్ 17 (ఎపి)

వచ్చేనెలలో సోవియట్ యూనియన్, జపాన్‌లతోపాటు పోలెండ్‌లో కూడా అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పర్యటిస్తారు

న్యూస్‌వీక్ పత్రిక ఈ విషయం తెలియజేసింది పోలాండ్‌లో నిక్సన్‌కు తప్పక ఘన స్వాగతం లభిస్తుందని, అధ్యక్ష ఎన్నికల సమయంలో అమెరికాలోని పోలిష్‌జాతీయులపై దీని పభావం ఉంటుందని నిక్సన్ పోలండ్ పర్యటకు వదానకారణం ఇదేనని న్యూస్ వీక్ పేర్కొన్నది

ఆగ్నేయ రైల్వే ప్రధాన కార్యాలయంమార్పునకై ఒరిస్సా విజ్ఞప్తి

భువనేశ్వర్, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

ఆగ్నేయ రైల్వే పధాన కార్యాలయాన్ని కలకత్తా నుండి ఒరిస్సాకు మార్చాలనే అభ్యర్థన విధాన సంబంధమైన విషయమనీ దీనిపై ఉన్నత స్థాయిలో నిర్ణయం గైకొనవలసి ఉంటుందని రైల్వే మంత్రి కె హనుమంతయ్య ఒరిస్సా ముఖ్యమంత్రి బిశ్వనాథ్ దాస్‌కు చెప్పినట్టు తెలుస్తున్నది

ఆ పధాన కార్యాలయాన్ని ఒరిస్సాకు మార్చాలని విజ్ఞప్తి చేస్తూ రైల్వే మంత్రికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించినట్టు ఢిల్లీ నుండి నేడు ఇక్కడకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి తెలిపారు

ఈ విషయంపై బిహార్, ఆంధ్ర పదేశ్ ముఖ్యమంత్రులతో కూడా సంప్రదించాలనీ పధానితో కూడా చర్చిస్తానుకున్నానని ఆయన చెప్పారు

సూయజ్ కాలువపై రాజీకి రుమేనియా మధ్యవర్తిత్వం

బుకారెస్ట్, ఏప్రిల్ 17 (యు ఎన్ ఐ)

సూయజ్ కాలువపై రాజకీయపరమైన సమస్యల పునరుద్ధరణకు సంబంధించితాత్కాలికమైన పరిష్కారం కుదిర్చే నిమిత్తం ఇజ్రాయిల్ ఈజిప్టులవద్ద రుమేనియా మధ్యవర్తిత్వం నెరపుతున్నట్టు ఇక్కడ మళ్ళీ వార్తలు వ్యాపించాయి

ఆ వార్తలను అధికారులు నిరాకరించనూలేదు ధృవపరచనూలేదు

రుమేనియా విదేశాంగశాఖ ఉపమంత్రి మూడురోజులపాటు ఇక్కడ పర్యటించి ఇజ్రాయిల్ పధానితో చర్చలు జరిపిన అనంతరం ఆ వార్తలు వ్యాపించాయి

బుఖారెస్ట్ నాయకుడు లోగడ తూజిప్ సందర్శించినప్పుడు తొలుత ఈ వార్తలు వ్యాపించాయి

కొత్తగూడెం బేరియం కార్మికుల సమ్మె

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్, 17

స్థానిక బేరియం కెమికల్ ఫ్యాక్టరీ కార్మికులు గత 8 రోజులుగా సమ్మె చేస్తున్నారు ఏడుగురు సూపర్ వైజరను మేనేజిమెంటు పనినుండి తొలగించినందుకు నిరసనగా వారీసమ్మెకు తలపెట్టారు. తొలగించిన సూపర్ వైజర్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కార్మికులు ఆందోళన చేస్తున్నారు

ఈపరిణామం ఏర్పడకముందు బేరియం కెమికల్స్ వర్కర్స్ యూనియన్ పన్నెండు కోరికలుగల సమ్మె నోటీసును యాజమాన్యం వారికి అందించినది సిఐటియు ఆధ్వర్యాన పనిచేస్తున్న ఈ యూనియన్ సమర్పించిన సమ్మె నోటీసులో రసాయన పరిశ్రమ వేతనాలబోర్డు సిఫారసు చేసిన విధంగా బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ కార్మికులందరికి జీతాలను నిర్ణయించాలని, కరువు భత్యాన్ని పెంచాలని సెలవు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, లాభాల బోనసు చెల్లించాలని విషవాయువులమధ్య పనిచేసున్నందుకు కార్మికులకు "రిస్క్ అలవెన్సు" ఇవ్వాలని కోరినారు

వాస్తవానికి కార్మికులు చేసేనున్న ఈసమ్మెను సిఐటియు ఐయన్‌టియుసి బలపరుస్తున్నాయి ఈ ఫ్యాక్టరికి చెందిన మరో యూనియన్ బేరియం కెమికల్స్ ఎంప్లాయీస్ యూనియన్ కూడా సమ్మె నోటీసు ఇవ్వాలని కోరినారు

ఈ సమ్మెకు నాయకత్వం వహిస్తూన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు శ్రీ పర్వతనారాయణ ఒక పత్రికా ప్రకటన గావించారు యూనియన్ పతినిధులతో మేనేజిమెంటు చర్చలు కొనసాగిస్తూనే అక్రమంగా సూపర్ వైజర్లను పనినుండి తొలగించడం అన్యాయమని తొలగించినవారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని కోరుతూ కార్మికులు సమ్మెకు తలపడం జరిగిందని ఈ విధంగా యాజమాన్యం వారు సమ్మెను ప్రోత్సహించిన వారయ్యారని ఆరోపించారు

పరిశ్రమ శాయన్నదస్థితిలో, కార్మికుల కోరికలను ఫ్యాక్టరీ యాజమాన్యంవారు అంగీకరించాలని రాష్ట్ర పభుత్వం పత్యేక శ్రద్ధతీసికొని కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని శ్రీ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు

కొత్తగూడెంలో ఉన్న ఈ బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీ దేశంలో ఏఫ్యాక్టరీ తయారు చేయని బేరియం నైట్రేట్‌ను ఉత్పత్తి చేస్తోంది అధిక విదేశీమారకాన్ని ఆర్జిస్తూ ఈ ఫ్యాక్టరీ గణనకెక్కింది

నాగార్‌కర్నూల్ సమితి గ్రామాలలో బావుల త్రవ్వకానికి చర్యలు

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూలు, ఏప్రిల్ 17

నాగర్‌కర్నూలు సమితి పాంతంలో నీటి ఎద్దడి తీర్చడానికి శీఘ్రగతిన చర్యలు గైకొంటున్నారు

సమితి అధ్యక్షుడు శ్రీ బి జంగిరెడ్డి ఇటీవల జరిగిన పంచాయితి సమావేశంలో పసంగిస్తూ సమితి పాంతంలో బావులు తవ్వాలని నిర్ణయించినట్టు తెలియజేసారు బావుల తవ్వకానికి నలం ఎంపికచేసి వెంటనే పతిపాదనలు పంపాలని కలెక్టరు అదేశించినటు అయిన తెలియజేసారు

వివరాలు అందగానే జిలాకలెక్టరుకు నివేదిస్తామని పతిపాదనల్ని శ్రీమతి ఇందిర సూచనను పాక్ అధ్యక్షుడు భుటో అంగీకరించిన దృష్ట్యా ఉభయ దేశాల మధ్య సంబంధాల గురించి విదేశాంగ శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం చర్చించింది

పాకిస్తాన్‌తో చర్చలలో భారతదేశం అనుసరించవలసిన విధానం గురించి సమావేశంలో సభ్యులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినటు తెలిసింది

దక్షిణ ఆసియా ఆగ్నేయాసియా పాంతాలలో సమష్టి భద్రతవుగురించి కూడా ఈసంఘం చర్చించినట్లు తెలిసింది అయితే ఈవిషయం ఇంకా పతిపాదన దశలోనే ఉన్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పినటు తెలిసింది

స్నేహ ఒప్పందానికై రష్యా సూచనకు జకార్తా నిరాకరణ

విదేశాంగ మంత్రి మలిక్ ప్రకటన

సింగపూర్ ఏప్రిల్ 17 (ఎ ఎఫ్ పి)

భారత దేశంతో కుదుర్చుకున్న రీతిలో తమతోకూడా స్నేహ ఒప్పందం కుదుర్చుకోవడానికి రష్యా సూచించినదనీ దానికి తాము నిరాకరించామనీ ఇండోనీషియా విదేశాంగ మంత్రి ఆదమ్‌మాలిక్‌గత రాత్రి ఇక్కడ తెలిపారు

"అటువంటి ఒప్పందం మాకు ఇప్పుడు అవసరంలేదు" అని ఆయన చెప్పారు ఆగ్నేయాసియాలోని విదేశ పతికూల పతిస్పందనలు ఏర్పాటుచేసిన విందు సందర్భంలో అడిగిన పశ్నలకు సమాధానమిస్తూ ఆయన పెవిధంగా చెప్పారు

"భారతదేశ అసమరాలూ, మా అవసరాలూ ఒకటికావు" అని ఆయన అన్నారు

ఆగ్నేయాసియా దేశాల సంస్థలోని ఇతర సభ్య త్వ దేశాల పతినిధులు సింగపూర్, ఫిలిప్పైన్స్ థాయిలాండ్‌లలో దీనికి రష్యా ఆహ్వాన చేసినా, దానిపై నిర్ణయం గైకొనేముందు వరస్సరం సంప్రదించుకోవలసి ఉన్నదని ఆయన చెప్పారు

హిందూ మహాసముద్రాన్ని పసిఫిక్ మహాసముద్రాన్ని కలపే మలక్కా జలసంధి గుండా ఇకి ఏదేశ యుద్ధ విమానం వెళ్ళాలన్నా ముందు ఇండోనీషియా అనుమతి పొందవలసి ఉంటుందని ఆయన చెప్పారు

అమెరికా నౌకాదళం ఇప్పటికే అనుమతి కోరినదనీ రష్యాకూడా అనుమతి కోరగలదని ఆశిస్తున్నామని మాలిక్ చెప్పారు

భారత-పాకిస్తాన్ సంబంధాలపై కేంద్ర సలహా సంఘం చర్చ

న్యూఢిలీ ఏప్రిల్ 17 (పి టి ఐ)

భారత పాకిస్తాన్‌ల మధ్య ముఖాముఖి చర్చలు జరగాలన్న పధాని శ్రీమతి ఇందిర సూచనను పాక్ అధ్యక్షుడు భుటో అంగీకరించిన దృష్ట్యా ఉభయ దేశాల మధ్య సంబంధాల గురించి విదేశాంగ శాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం చర్చించింది

పాకిస్తాన్‌తో చర్చలలో భారతదేశం అనుసరించవలసిన విధానం గురించి సమావేశంలో సభ్యులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినటు తెలిసింది

దక్షిణ ఆసియా ఆగ్నేయాసియా పాంతాలలో సమష్టి భద్రతవుగురించి కూడా ఈసంఘం చర్చించినట్లు తెలిసింది అయితే ఈవిషయం ఇంకా పతిపాదన దశలోనే ఉన్నదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పినటు తెలిసింది

ట్రివేండ్రంలోని రష్యా సాంస్కృతిక కేంద్రం తిరిగి నేడు ప్రారంభం

న్యూఢిలీ, ఏప్రిల్ 17 (పి టి ఐ)

లోగడ మూసివేసిన టివేండ్రంలోని సోవియట్ సాంస్కృతిక కేంద్రాన్ని తిరిగి రేపటి మండి ప్రారంభిస్తున్నట్టు కేరళ ముఖ్యమంత్రి అచ్యుతమేనన్ నిన్న ఇక్కడ తెలిపారు

కాన్సులేట్ కాని, వాణిజ్య కార్యాలయం కాని లేనిచోట అటువంటి కేంద్రాలుండడం పై వివాదం ఉత్పన్నమైన సందర్భంలో దీనిని ఇకి వరకు మూసివేసారు.

పోర్చుగీసు దాడుల దృష్ట్యా టాంజానియా సేనల సర్వసన్నద్ధత

దార్-ఏ-సలాం, ఏప్రిల్ 17 (ఎపి)

టాంజానియాపై పోర్చుగీసు విమానాల దాడుల ఫలితంగా ముటాంబిక్ పరిహద్దులోని టాంజానియా సేనలను సర్వసన్నద్ధంగా ఉంచినట్లు టాంజానియా పధాని రష్యదా కిబాజా తెలియజేసారు

ముటాంబిక్ విమోచన సంస్థపై పోర్చుగీసు పభుత్వం దాడులు సాగిస్తున్నది ఈ సంస్థ పధానకార్యాలయం టాంజానియాలో ఉన్నది.

పి.వి. కి ఉన్న ప్రజాదరణ మరెవరికీ లేదని దీక్షిత్ విశ్వాసం

న్యూఢిలీ ఏప్రిల్ 17 (పిటిఐ)

"ముఖ్యమంత్రి పి వి నరసింహారావుకు ఉన్నంత ప్రజాదరణ మద్దతు మరెవ్వరికీ లేదు" ఆంధ్ర పదేశ్‌లో మరణించిన ఎం పి పదమంత కాంగ్రెస్ అధిష్ఠానవర్గ పతినిధులు అయిన ఉమాశంకర్ దీక్షిత్ నిన్న ఇక్కడ అన్నారు

పి వి నరసింహారావుకు వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్‌లో ఒకవర్గంవారు సంతకాల సేకరణకార్యక్రమం గురించి హైదరాబాద్‌నుండి వార్తలు వస్తున్న సందర్భంలో శ్రీ దీక్షిత్ పైవిధంగా అన్నారు

ఆంధ్ర పదేశ్ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలను తిరిగి స్వీకరించిన సందర్భంలో శ్రీ పి వి నరసింహారావును సన్మానించేందుకు నిమిత్తం ఢిల్లీలో పి వి పత్యేకంగా దక్షిణ భారత సాంస్కృతిక సంఘాలు సన్మాన ఏర్పాటు చేసిన సభలో పసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి సానే ముఖ్యమంత్రి పదవి బాధ్యతలను స్వీకరించగలవారనలో చూడవలసినదిగా పధాని తమకు బాధ్యత అప్పగించినప్పుడు "అజాతశత్రు"గా చెప్పతగిన వ్యక్తి ఆయనొక్కరే తమకు కనిపించారని శ్రీ దీక్షిత్ తెలిపారు ఆయన నాయకత్వాన ఒక్క తెలంగాణాయే కాక మొత్తం ఆంధ్ర పదేశ్ అభివృద్ధి చెందగలదని శ్రీ దీక్షిత్ విశ్వాసం వ్యక్తంచేశారు

పార్టీ పధానికలో చేసిన బాధ్యతలు అనుసరించి తాను స్వీకరించిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అందదండలు లభిస్తున్నట్టే శ్రీ పి వి నరసింహారావుకూడా విశ్వాసం వ్యక్తంచేశారు

రాష్ట్రంలో గమనార్హమైన శక్తులను పటిష్టం చేయడానికి న్యాయశక్తులు కృషి జరుపగలనని ఆయన ఆ సందర్భంలో వ్యక్తంచేశారు తెలుగువారల సమిష్టి పయత్నాలు రంగంలోకి లుగకుండా చూస్తానని ఆయన చెప్పారు

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ హిందీలో పసంగించి సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన బహిరంగసభలో మంత్రి శ్రీ భీమ్‌రావు ఆయనకు శ్రద్ధాంజలి పటించారు హరిజనులు బలహీనవర్గాల అభ్యున్నతికై అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు

పేదల పురోభివృద్ధికి కృషిసల్పాలని కాంగ్రెస్ వాదులకు మంత్రి విజ్ఞప్తి

ఆదిలాబాద్, ఏప్రిల్ 17

సామాన్యుల పయోజనాలకుద్దేశించిన పభుత్వ పథకాల అమలుకు పతికాంగ్రెస్ కార్యకర్త కనీసం కనలేకుండా కృషిచేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి శ్రీ కె భీమ్‌రావు విజ్ఞప్తి చేసారు

బాకు కాంగ్రెస్ కార్యాలయానికి నిన్న ఇక్కడ పారంభోత్సవంచేస్తూ పేదల అభ్యున్నతికై కాంగ్రెస్ నాయకులు కృషి సల్పాలని ఆయన కోరారు

ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ 81వ జయంతి సందర్భంగా ఇక్కడ ఏర్పాటయిన బహిరంగసభలో మంత్రి శ్రీ భీమ్‌రావు ఆయనకు శ్రద్ధాంజలి పటించారు హరిజనులు బలహీనవర్గాల అభ్యున్నతికై అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు

భారత ప్రభుత్వం

అణుశక్తి విభాగం

మద్రాసు ఆటోమిక్ పవర్ ప్రాజెక్టు

ప్రకటన నెం. 6/72

వర్కు ఛార్జ్డ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో దిగువ తెల్పిన పదవులకు 8-5-72 తేదీ వరకు నిర్ణీత ఫారంలో ద

నేడే చూడండి
SHARADA TALKIES
(Saroornagar)
శారదటాకీస్-సరూర్‌నగర్
"చిన్ననాటి స్నేహితులు"
తా:-ఎన్ టి రామారావు, జగ్గయ్య, కృష్ణకుమారి, వాణిశ్రీ, దేవిక, రాజబాబు
రోజూ మ. 2-30 6-30, 9-30
(ఆర్-6077)

13వ సంయుక్త వారం
పిల్లా? పిడుగా?

దీపక్-హైదరాబాద్
రోజూ 4 ఆటలు: 2-30, 6-30, 9-30
వి ఎస్ ఆర్ పిక్చర్స్ వారి

42వ సంయుక్త వారం

నూర్ మహల్-అంబర్‌పేట
రోజూ: 2-30 6-00, 9-30
జగదీశ్-వనవరి
మలిశారుగ-మూన్వి
— ప్రత్యేకాకర్షణ —
మద్రాస్‌లో ప్రేమనగర్ శతదినోత్సవంలో వారాగణం పాల్గొనుట వివరములు
పాల్గొంటున్నది తం.వదర్ ఎంపబడుతున్నది

నేడే చూడండి
ఆటల సమర్పించు
శ్రీ కల్పనచిత్ర వారి
సోమరిపోతు

తా॥ చలం, విజయలలిత జ్యోతి లక్ష్మి. ఛాయాదేవి రాజనాల. అల్లురామలింగయ్య చంద్రమోహన్
సంగమ్ హైదరాబాద్ కమల్ బాదర్‌ఘాట్
ఆటలు: మ 2-30, 6-00, 9-30
చిత్రాణి-సికిందరాబాద్
2-00 6-00 9-30
ప్రభాత్ అమ్మం రమేష్ సికిందరాబాద్
శ్రీనివాస్-వరంగల్

31 మంది సభ్యులతో నగర ప్రజాసమితి అడ్‌హాక్ కమిటీఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 17

నగర ప్రజాసమితి కార్యకర్తల సమావేశం కేంద్ర కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ టి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఏప్రిల్ 14న జరిగినది 31 మంది సభ్యులతో నగర అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు ఇటీవలి విధాన సభ ఎన్నికలకు పోటీచేసిన అభ్యర్థులకు ఒక్కొక్క సీటు యోజన వరంనుండి ఇద్దరేసి సభ్యులను సూచించడానికి అధికారమిచ్చారు శ్రీయుతులు ఎన్ యాదవ రెడ్డి కన్వీనర్ ఎస్ రమవీరరావు ఇ వి పద్మనాభన్, ఇద్దరివిశాల్‌పిటి మునీర్ జమాల్ ఎస్ శంకరయ్య, సి నారాయణ రావు, టి సత్యనారాయణ కిలేసింగ్ లక్కరీ-వీరునూచించే 12 మందితో 31 మంది అడ్‌హాక్ కమిటీ ఏర్పడుతుంది వార్డుకమిటీలను అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేస్తుంది

భీమాసంస్థ ఉద్యోగుల "సామూహిక సెలవు"

న్యూఢిల్లి, ఏప్రిల్ 17 (యు.ఎన్ ఐ)

బోనస్ మొదలైన కోర్కెల్ని పరిష్కరించాలని కోరుతూ జీవితభీమా కార్పొరేషన్ ఉద్యోగులు ఈనెల 26వ తేదీన సామూహికంగా "కాజువల్" సెలవు పెడతారు

మైసూరులాటరీఫలితాలు

బెల్‌గామ్ ఏప్రిల్ 17 (ఏ టి ఐ)

మైసూర్ స్టేట్ లాటరీ 33వ డ్రాలో మొత్తం ఐదు సీరీస్‌లకు సమానంగా అనువరించే 5 లక్షం రూపాయల ప్రత్యేక బహుమతి బెంగుళూరునగర లో అమ్మకమైన ఇయ 1556504 టిక్కట్టుకు లభించింది

ఒక్కొక్కటి ఒక్కొక్కలక్ష రూపాయలుండే 5 ప్రథమ బహుమతులు క్రింద పేర్కొన్న టిక్కట్టుకు లభించాయి

ఇ ఆర్ సీరీస్-బెంగుళూరులో అమ్మకమైన 1981394 నంబరు టిక్కట్టు

ఇ ఎస్ సీరీస్- దేవనగరెలో అమ్మకమైన 1297377 నంబరు టిక్కట్టు

ఇ టి సీరీస్ - మెర్కారోలో అమ్మిన 1663543 నంబరు టిక్కట్టు

ఇ యు సీరీస్ - మాండ్యాజిల్లాలోని నాగమంగళ్‌లో అమ్మకమైన 1495484 నంబరు టిక్కట్టు

ఇ వి సీరీస్ - బెంగుళూరులో అమ్మకమైన 1415662 నంబరు టిక్కట్టు

సుధ-శాలిబండ
18, 19, 20 తారీఖులు
ఉదయం 11-30 గం॥కు
బాలరాజు
తా- ఎ నాగేశ్వరరావు అంజలి, ఎస్ వరలక్ష్మి కీ.శే శివరావు

సుదర్శన్
అయిత కూకట్‌పల్లి
18, 19, 20 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
ప్రైవేటు మాష్టారు
(కొత్తప్రింటు)
తా:- కృష్ణ, కాంచన, రామ్మోహన్, గుమ్మడి. రేలంగి
స్త్రీలకు ప్రత్యేకతరగతి రు 60 పైకలదు

9వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30 6-00, 9-30



బసంత్ హైదరాబాద్ సెలెక్ట్ బోలారం
నటరాజ్-మహబూబ్‌నగర్
తదుపరి మార్పు
సుభాష్-మహబూబ్‌నగర్

సాగర్-హైదరాబాద్
18 19, 20 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు
ఉండమ్మాబొట్టుపెడుతా
తా:- శ్రీ వి ఉమేష్ చంద్ర భూపాల్. జ నకి జాగయ్య

పాంబు దాడులపై అమెరికా పార్లమెంటు సభ్యుల నిశిత విమర్శ

వాషింగ్టన్ ఏప్రిల్ 17 (రాయిటర్)

ఉత్తర వియత్నామ్‌లోని హైఫాంగ్ ప్రాంత-పై బాంబుదాడులకు నిక్సన్ ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని వియత్నామ్ విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రముఖ పార్లమెంటుసభ్యులు నిశితంగా విమర్శించారు

బాంబుదాడులను సెనేటర్ ఎడ్వర్డ్ కెన్నడీ తీవ్రంగా విమర్శించారు నిక్సన్ ప్రభుత్వం చాలా స్పష్టంగా యుద్ధాన్ని ఉధృతం చేసినట్లు భావిస్తున్నాను నిక్సన్ అనుసరించిన వియతామ్ విధానం ఘోర వైఫల్యానికి ప్రతీకగా నిలవనిదర్శనమని కూడా సెనేటర్ కెన్నడీ వ్యాఖ్యానించారు

పార్లమెంటు సమావేశాలు సోమవారం నాడు తిరిగి ప్రారంభమైనప్పుడు నిక్సన్ ప్రభుత్వనిరసనపై మరింత తీవ్రంగా విమర్శలు చెలరేగడానికి యిది నాందీసూచనగా పరిశీలకులు భావిస్తున్నారు

అధ్యక్ష ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్న సెనేటర్ సర్డ్మండ్ ముస్కీ ప్రభుత్వ నిర్ణయం తనకు దిగ్భ్రాంతి కలిగించిందని అన్నారు నాయకుడుగా ప్రెసిడెంట్ నిక్సన్ ఘోరంగా విఫలమైనారనడానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు.

సెనేటర్ ముస్కీ డెట్రాయిట్ నగరంలో పౌర సభ్యులు, అభివానుల సమావేశంలో ప్రసంగిస్తున్నసమయంలో ప్రభుత్వనిర్ణయం తెలిసినపుడు ఆయనతన ప్రసంగ పాఠాన్ని అర్థాంతరంగా ముగించి, నిక్సన్ వియత్నామ్ విధాన వైఫల్యంగురించి మాట్లాడారు ప్రభుత్వం అమెరికా వజలకు యిచ్చిన హామీనాన్ని ఉల్లంఘించినది తాజానిర్ణయం ఫలితంగా యుద్ధంలో అమెరికన్ జోక్యం మరింత ఎక్కువై అమెరికన్ సైనికులు అధిక సంఖ్యలో మరణించడం, యుద్ధ ఖైదీలుగా పట్టుబడడం తథ్యమని సెనేటర్ ముస్కీ చెప్పారు

వియత్నామ్ నుండి సైన్యాల ఉపసంహరణ విధానానికి పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఆయన విమర్శించారు.

డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వానికై ప్రయత్నిస్తున్న మరో అభ్యర్థి మాజీ ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శిస్తూ పోరాటాన్ని తక్షణం విరమించి సమస్యా పరిష్కారానికి సమితిలో కృషి ప్రారంభించాలని సూచించారు నిక్సన్ గైకొన్న నిర్ణయం యుద్ధాన్ని ఉధృతం చేసే కొత్త పరిణామమని అన్నారు ఇది చాలా విచారకరమైన నిర్ణయం యుద్ధంలో అమెరికా జోక్యంచేసుకోరాదని నా అభిప్రాయం బాంబుదాడులు సాగించే బదులు అమెరికా యీ సమస్యను భద్రతా మండలి పరిశీలనకు నివేదించి, పోరాట విరమణకు యత్నించాలని హంఫ్రీ చెప్పారు

నిక్సన్ ప్రభుత్వం అనుసరించిన వియత్నామ్ విధానం విఫలమైందని డెమొక్రటిక్‌పార్టీ సెనేటర్ విలియమ్ ఫుల్‌బ్రైట్ కూడా విమర్శించారు ప్రజాభిప్రాయం ఏ విధంగా పరిణమిస్తుందోనని ఆయన అన్నారు

హైఫాంగ్‌పై విమానదాడుల వార్త పార్లమెంటు సభ్యులకు ఆశ్చర్యం కలిగించినది ఈ విషయం వారిలో ఎవ్వరికీ ముందుగా తెలిసినదనడానికి ఏ విధమైన సూచనలు లేవు

తనకు యీ విషయం ముందుగా తెలియదని డెమొక్రటిక్ పార్టీ సెనేటర్ సాయుధ బలాల వ్యవహారాల ఉపసంఘం అధ్యక్షుడు అయిన జాన్ స్టెన్నిస్ చెప్పారు.

విదేశాంగమంత్రి విలియం రోజర్స్ సెనేట్ సభ విదేశ వ్యవహారాల ఉపసంఘ సమావేశంలో విదేశీ సహాయ కార్యక్రమాలపై రేపు ప్రసంగించవలసి ఉన్నది ఆ సమయంలో ఆయన తీవ్ర విమర్శనను ఎదుర్కోవలసి వస్తుందని భావిస్తున్నారు.

వివరాలు పూర్తిగా తెలిసేవరకు బాంబుదాడులపై తానేమీ వ్యాఖ్యానించ దలచుకోలేదని విదేశ వ్యవహారాల ఉపసంఘం అధ్యక్షుడు విలియమ్ ఫుల్‌బ్రైట్ అన్నారు.

గరళంతోముందులు

మదరాసు ఏప్రిల్ 17

అమెరికా రాయబారి కెన్నెత్ బి-కీటింగ్ గిండీ వద్ద ఉన్న మదరాసు నర్సరీనాన్ని ఇటీవల సందర్శించారు

రామలిస విదేశీ అనే ఒక అమెరికన్ ఈ మదరాసు నర్సరీని పాలకుడు ఈయనను "దిస్కోకిమాన్ ఆఫ్ మద్రాస్" అంటుంటారు

ఈనర్సరీలో 26 రకాల నర్సాలు 400 పైచిలుకు ఉన్నాయి ఈపాములనుంచి గరళం తీసి ఆదునిక ఔషధాల తయారీకి ఉపయోగిస్తున్నారు

శ్రీ విదేశీ ఈళ్ళో లేనందున ఆయన తరపున ఆయన సహాయకులు శ్రీమతి నీనా చటోపాధ్యాయ రాయబారి కీటింగ్‌కి స్వాగతం చెప్పారు ఈమె ప్రసిద్ధ వంగ కవి, 'వందే మాతరం' గీత రచయిత బంకించంద్ర చటోపాధ్యాయ మనమరాలు

ఈనర్సరీలో పనివారు పాముల కోరల నుంచి విషం పిండుతుంటే శ్రీ కీటింగ్ తిలకించారు "మనుషులలో కూడా ఇలా విషం పిండివేసే సాధనం ఉంటే బాగుండును" అని ఆయన చమత్కరించారు

'భారత-బంగాదేశ్ మైత్రిని ఏళ కీ విడదీయజాలదు'

తంగైల్ గెరిలానాయకుడు ఖాదర్ సిద్దికి ప్రకటన

కలకత్తా ఏప్రిల్ 17 (ఏ టి ఐ)

భారత-బంగాదేశ్ మైత్రిని ప్రపంచంలో ఏళ కీ విడదీయజాలదనిబంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధుడు. తంగైల్ గెరిలా నాయకుడు ఖాదర్ సిద్దికి ఇక్కడ అన్నారు

బంగ్లాదేశ్ విమోచన పోరాటంలో సిద్దికి నాయకత్వానగల "ఖాదర్ బాహిని" పాక్ సైనికులకు వ్యతిరేకంగా వీరోచిత మైన పోరాటం సాగించింది

పచ్చేనెల శాలిబండలో పోతులూరువీరబ్రహ్మేశ్వర ఆరాధన ఉత్సవాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

శాలిబండలోని సుధాటాకీస్ ఎదుటఉన్న లింగేశ్వరనిలయానికి చెందిన హాలులో విరాట్ పోతులూరు వీరబ్రహ్మేశ్వర ఆరాధన ఉత్సవాల సందర్భంగావచ్చేనెల 22వ తేదీ రాత్రి 10గంటలకు శ్రీ వీరబ్రహ్మం చరిత్ర, "రాజయోగి" అనే నాటక ప్రదర్శన, 23వ తేదీ శ్రీ చక్రపాణి భాగవతార్ "వీరబ్రహ్మం" హరికథ, 24వ తేదీ "శ్రీకృష్ణరాయభారం" అనే పౌరాణిక నాటక ప్రదర్శన మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తారు

బూరుగంపహాడ్‌లో ఆయుర్వేద ఆస్పత్రి

భద్రాచలం ఏప్రిల్ 17 (ఏ టి ఐ)

బూరుగంపహాడ్‌లో విశాల సహాయంతో నిర్మించిన ఒక ఆయుర్వేద ఆస్పత్రి దేశీయ వైద్యశాల డైరెక్టర్ శ్రీ బి. శివచంద మొన్న పారంభోత్సవంచేసారు త్వరలోనే ఆస్పత్రిని అభివృద్ధి పరచనున్నట్టు శ్రీ శివచంద ప్రకటించారు.

భద్రాచలంవద్ద జీపు ప్రమాదంలో బాలుని మృతి

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం, ఏప్రిల్ 17

సుమారు 12 సంవత్సరాల వయస్సు బాలుడు ఐతుల వెంకటేశ్వరు, ఇక్కడికి సుమారు 2 మైళ్లలోఉన్న సారపాకగ్రామం వద్ద జీప్ప్రమాదానికి గురిఅయి మరణించాడు. గుర్తుతెలియని జీపు మాత్రం వెళ్లిపోయింది.

బూరంపాడు పోలీసుఠాణాకి వెంటనే సిర్యాదుచేశారు.

వియత్నామ్‌పై విమాన దాడులు ఆపాలని ఢాకాసభ విజ్ఞప్తి

ఢాకా, ఏప్రిల్ 17 (ఏ టి ఐ

అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నామ్ పట్ల సంఘీభావ సూచకంగా నిన్న ఇక్కడ ఒక సభ జరిగింది

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులను వెంటనే నిలిపివేయాలని సేనలన్నిటిని ఉపసంహరించుకోవాలని అమెరికాకు ఆ సభ విజ్ఞప్తి చేసినది

బంగాదేశ్‌లోని ఆసియా-ఆఫ్రికా సంఘీభావసంస్థ బంగాదేశ్ శాంతి సమితి అధ్వర్యాన జరిగిన ఆ సభకు అలేపుర్ రహమాన్ అధ్యక్షత వహించారు

ఉత్తరవియత్నామ్‌నూ, దక్షిణ వియత్నామ్ విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించవలసినదిగా బంగాదేశ్ ప్రభుత్వానికి ఆ సభ విజ్ఞప్తి చేసినది

వలసవిత్వానికి వ్యతిరేకంగా సాగే విమోచన పోరాటాలన్నిటినీ బలపరచాలనేదే తమ ప్రభుత్వ విధానమని ఆర్థిక మంత్రి తాజుద్దీన్ అహ్మద్ తెలిపారు.

రాష్ట్రాల అధికారాలపై చర్చలకు కరుణానిధి సూచన

మదురై, ఏప్రిల్ 17 (ఏ టి ఐ)

కేంద్ర రాష్ట్రాలకు కొన్ని అధికారాలు దత్తంచేయడం గురించి చర్చించి ఆ చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని సవరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి నిన్న ఇక్కడ కోరారు

రక్షణ, కరెన్సీ కమ్యూనికేషన్లు విదేశ వ్యవహారాలు మాత్రమే కేంద్రం చేతులలో ఉండాలని తమిళనాడు స్వయత్తపాలనాధికారాల్ని కోరుతున్నదంటే వేర్పాటును కోరడం కాదని శ్రీ కరుణానిధి ఇటీవల కాంచీపురంలో డి ఎం కె మహాసభలో మాట్లాడుతూ అన్నారు

తమిళనాడులో కాంగ్రెస్ డి ఎం కె సంబంధాలు తెగిపోయినంత మాత్రాన దాని ప్రభావం కేంద్రరాష్ట్ర సంబంధాలపై పడనక్కరలేదని కేంద్రంతో రాష్ట్రం ఏవిధంగా సహకరించగలుగుతుందని శ్రీ సి సుబ్రహ్మణ్యం ప్రశ్నించడం చోద్యంగా ఉందని ఆయన అన్నారు

ప్రొఫెసర్ యస్.ఎన్. సింగ్‌కు వీడ్కోలు

హైదరాబాద్ ఏప్రిల్ 17

ఉస్మానియావిశ్వవిద్యాలయం అంతశాస్త్రవిభాగం అధిపతి డాక్టర్ ఎస్ ఎన్ సింగ్ పదవీవిరమణచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ అంతశాస్త్ర శాఖఅనుబంధ శాఖాలల అంతశాస్త్ర అధ్యాపకుల పక్షాన ఇటీవల ఒక విడ్కోలు సభనిర్వాహించారు వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎన్ సరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు

శ్రీ సింగ్ ప్రతిభావిశేషాలను వర్ణిస్తూ సంఘం తరపున సన్మానపత్రం సమర్పించారు

ఉస్మానియా విద్యార్థులలో లండన్ నుండి డి ఎస్ సి పట్టం పొందినవారిలో డాక్టర్ సింగ్ ప్రథములు

Prabhat
ఏప్రిల్ 18, 19 20 తేదీలు
ఉదయం 11-30 ఆట
కీలుగుర్రం
నాగేశ్వరరావు, అంజలి

బాలాజీ-ముషీరాబాద్
18, 19 20 తారీఖులు
ఉదయం 11-00 గం.
మహామంత్రి తిమ్మరుసు
ఎన్ టి రామారావు. ఎస్ వరలక్ష్మి దేవిక ఎల్. విజయలక్ష్మి గుమ్మడి. రేలంగి

నేడే చూడండి
వీనస్‌పిక్చర్స్
పెళ్ళికానుక

ఏ. నాగేశ్వరరావు. బి సరోజాదేవి. కృష్ణకుమారి. జగయ్య. రేలంగి. గిరిజ గుమ్మడి
దర్శకత్వం: శ్రీధర్
అలంకార్-సికిందరాబాద్
రోజూ: 2-30, 6-00, 9-30
-నవయుగ

రంగనాథ్
18 19 20 తారీఖులు
ఉదయం 10-30 గం.
మాంగల్యబలం
తా॥ ఎ నాగేశ్వరరావు సావిత్రి, జగయ్య రాజసులోచన, రేలంగి, ఎస్ వి రంగారావు
కన్నాంబ సూర్యకాంతం

కళ్యాణ
18 19, 20 తారీఖులు
ఉదయం 11-30 గం॥కు
సతీ సులోచన
తా:- ఎన్ టి రామారావు అంజలి, ఎస్ వి. రంగారావు, కాంతారావు చలం

14వ సంయుక్త వారం

ప్రభాత్-హైదరాబాద్
రోజూ 3 ఆటలు 2-30, 6-00 9-30
నరసింహాటాకీస్-నాగార్జునసాగర్

14వ సంయుక్త వారం:

సుదర్శన్ హైదరాబాద్ రోజూ 3 ఆటలు: 2-45 6-15 9-30 రామా-వరంగల్
ఆదివారం 3 రోజులు
అంజలి సికిందరాబాద్ రోజూ 2-15, 6-15, 9-30 వెంకటలక్ష్మి-ఖమ్మం
ఉమేష్ టాకీస్

19-4-72 బుధవారం ఉదయం 11-30 ఆటతో గొప్ప విడుదల



బసంత్ హైదరాబాద్ రీగల్ ఖైరతాబాద్ అలంకార్ సికిందరాబాద్
నేడే అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం
బసంత్: ఉ: 11-00 నుండి 1.00 గంట, సా: 4-00 నుండి 7.00 గంటలు.
హెచ్చుతరగతులకు మాత్రమే ఇతరథియేటర్లలో ఆటల వేళలలో
దుర్గా-వరంగల్ సుందర్-ఖమ్మం
ఏప్రిల్ 19 నుండి 23 వరకు రోజూ 4 ఆటలు: 11-30, 2-30, 6.00, 9-30

ఆకాశవాణి

బుధవారం 19-4-1972

హైదరాబాద్-ఎ 405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తి ముక్తావళి 6-45 వాద్యసంగీతం 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ 7-45 నగరవాణి 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 వి. సరస్వతి: వీణ 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 వాద్య గోష్ఠి 1-30 మహిళా సమాజం శ్రీల కార్యక్రమము 1-55 భావవరిణమూడిన 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 చల్లపల్లి కృష్ణమూర్తి 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లంలో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 వ్యవసాయదారులకు 6-50 గ్రామసీమలు 7-00 అనగఅనగ కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇల్లూ వాకిలి 7-30 చిత్రసీమ 7-45 ఆరోజులు నాటిక 8-15 వి. సరస్వతి: వీణ 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రము) 9-00 ఆంగ్లంలో వార్తలు 9-15 చిత్రసీమ 9-45 మళ్ళీవిందాం 10-30 భావవరిణ మూడవ, అనగఅనగ, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-45 ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం యువవాణి 7.05 హిందూస్తానీ సంగీతం 7-20 తరుణతరంగిణి 7-30 నేటి కార్యక్రమాలు 7-35 సినిమాగానే 7-45 రేడియో నాటకాల 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 సినిమాగానే 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 2-00 కాష్ఠాతరంగ్: నిలయ విద్వాంసుడు 2-10 హిందీలో వార్తల 2-20 సినిమాగానే 2-30 శాస్త్రీయ సంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 6-30 యువవాణి హిందూస్తానీ సంగీతం 6-45 సినిమాగానే 6-55 హిందీలో వార్తలు 6-10 ఉర్దూలో కార్యక్రమము 6-40 చర్చ 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమము 7-05 పాశ్చాత్య సంగీతం 7-20 పలెవట్టు 7-50 వినువీధి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 కన్నడకార్యక్రమం 8-35 పార్లమెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 సినిమాగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 నైరంగ్ ఉర్దూలో కార్యక్రమము, 10-30 అనగఅనగ, ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor Gora Sastry